RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 225 ఆదివారం, డిసెంబర్ 28 2025, పేజీలు - 8 వెల : 3/-







# ప్రతి పైసా ప్రజలకు ఖర్చు పెట్టాలనేదే
# మా ప్రభుత్వ ఉద్దేశం

**నేలకొండపల్లి :** ధనిక రాష్ట్రంలో సంపదను గత పాలకులు పంచకుండా అప్పులు చేశారని, పది సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం అనంతనగర్‌లో జరిగిన సభలో భట్టి పాల్గొన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం 65 శాతం ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు .ప్రజల అవసరాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, రైతుల కోసం 12, 500 కోట్ల రూపాయలను విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వడం ఏ దేశంలోనూ లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెపితేనే గత పాలకులకు ప్రజలు ఓట్లేశారని, కానీ పేదలకు ఒక్క ఇల్లు కూడా



గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని మంచి చేశారనే కారణంతోనే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 75 శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను ప్రజలు గెలిపించారని అన్నారు. ప్రతి పైసా ప్రజలకు ఖర్చు పెట్టాలనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని, ప్రజలు ఆశించినట్లుగానే రాష్ట్రంల

# డ్రగ్స్ కేసులపై బండి సంజయ్
# షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్,డిసెంబరు 27 :** డ్రగ్స్ కేసులపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు



వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. (శనివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో మాట్లాడారు బండి సంజయ్.నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయి..? అని నిలదీశారు. సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు బండి సంజయ్ కుమార్.డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
# రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం

**న్యూ ఢిల్లీ :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా) రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్?ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు.పేద, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించకుండా చూసుకోవడానికి ఇంటింటిని సందర్శించాలని కాంగ్రెస్ నేతలను కోరారు. ఎంజీనరేగాపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం, దేశవ్యాప్త ంగా ప్రజా ప్రచారాన్ని ప్రారంభించడం కాంగ్రెస్ నాయకుల సమష్టి బాధ్యత అని తెలిపారు. దిల్లీలో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మల్లికార్జున ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యా నించారు.ఎస్ఐఆర్ విషయంలో బీజేపీ, ఎన్నికల సంఘం కుట్ర స్పష్టంగా ఉందని, కాంగ్రెస్ తమ కార్యకర్తల ఓట్లు తొలగించకుండా చూసుకో వాలన్నారు మల్లికార్జున ఖర్గే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలపై అందరం ఐక్యంగా పోరాడాలని సూచిం చారు. అలాగే బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందులవుపై జరుగుతున్న దాడులకు తాము ఖండిస్తున్నామని తెలిపారు. యావత్ దేశం వారి గురించి ఆందోళన చెందుతోందన్నారు.'ఎంజీనరేగా రద్దు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం'ఎంజీనరేగా రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం కోసం నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలని పార్టీ నాయకులకు ఖర్గే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులు తీవ్రమైన ముప్పులో ఉన్న సమయంలో ఈ సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని అన్నారు. ఎంజీనరేగా యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన దార్శనిక చట్టమని కొనియాడారు.ఈ స్కీమ్?కు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయని అన్నారు. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో



ఎటువంటి సంప్రదింపులు లేకుండానే మోదీ సర్కార్ ఎంజీనరేగా చట్టాన్ని రద్దు చేసిందన్నారు. బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?తో సంబంధం ఉన్న సంస్థలు క్రిస్మస్ వేడుకలపై జరిపిన దాడులు మత సామరస్యాన్ని దెబ్బతీశాయని ఆరోపించారు. ఈ దాడులు ప్రపం చవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను దెబ్బతీశాయని విమర్శించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్?ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు. పేద, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించకుండా చూసుకోవడానికి ఇంటింటిని సందర్శించాలని కాంగ్రెస్ నేతలను కోరారు. ఎంజీనరేగాపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం, దేశవ్యాప్తంగా ప్రజా ప్రచారాన్ని ప్రారంభించడం కాంగ్రెస్ నాయకుల సమష్టి బాధ్యత అని తెలిపారు. దిల్లీలో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మల్లికార్జున ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల్లో గజగజ
# వణికిస్తున్న చలి

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకు ముదురుతోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు గణనీ య ంగా పడిపోవడంతో ప్రజలు గజగజ వణికిపో తున్నారు. అనేక జిల్లాల్లో రాత్రి వేళ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు చేరుతుండ టంతో, జనం బయటకు రావాలంటేనే భయ పడుతున్నారు. అయితే, ఈ విపరీతమైన చలి ప్రభావం ఈ నెల 31 వరకు మాత్రమే ఉంటుందని, ఆ తర్వాత వాతావరణంలో స్వల్ప మార్పులు రావచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం, ప్రస్తుత ం గాలి దిశ తూర్పు మరియు ఆగ్నేయ వైపు నుండి వీస్తోంది. దీని ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు నెలకొంటుంది. ముఖ్య ంగా సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. తగ్గుముఖం పట్టినట్లు అనిపించినా, మళ్ళీ సంక్రాంతి పండుగ సమయంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచ నా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది.రాబోయే మూ డు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చలి గాలులు కొనసాగు తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# భాష మార్చుకుని
# హుందాగా వ్యవహరించు

**సికింద్రాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందా గా వ్యవహరి ంచాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యా దవ్ హితవు పలికారు. శనివారం సికింద్రా బాద్ లోని తహసీల్దార్ కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మీ (4) ఆర్థికసాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీ



లు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని రెండేళ్లు అవుతున్నా నేటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదని, ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతి నెలా అందిస్తామన్న 2500 రూపాయలు ఏమయ్యాయని, వికలాంగులకు 3 వేల నుంచి 6 వేలకు పెంచుతామన్న పెన్షన్ ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తొండలు వదులుతా.. పేగులు మెడలో వేసుకుంటా అంటూ ముఖ్యమంత్రి అని మాట్లాడటం విచారకరమని అన్నారు. బూతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థానానికి ఉన్న గౌరవాన్ని దిగజార్చుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన భాష మార్చుకోవాలని, మంచి పనులు చేసి ప్రజల మన్ననలను పొందారని సూచించారు.

# దళితుల భూములను
# దౌర్జన్యంగా లాక్కున్నారు



**నాగర్ కర్నూల్ జిల్లా,డిసెంబరు 27 :** కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ) సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు.(శనివారం) నాగర్ కర్నూలు జిల్లాలో జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భం గా వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టకి తీసుకెళ్లి పరిష్కరిం చేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత.మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టిం చుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# జిల్లాల పునర్విభజనలో కీలక
# మార్పులకు సిద్ధమైన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,డిసెంబరు 27 :** జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (శనివారం) ఏపీ సచివా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల పునర్వి భజనపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు. గత నెల 27వ తేదీన జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.



ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. అయితే ఈరోజు(శనివారం)తో గడువు ముగుస్తోంది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు.ఏపీ వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు రాగా... వాటిని పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. మార్పులు, చేర్పుల తర్వాత డిసెంబర్ 31వ తేదీన తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది ప్రభుత్వం. జిల్లాల పునర్విభజనలో భాగంగా రాజంపేటను కడపలో కలిపి, రాయచోటిని మదనపల్లిలో కలిపే ప్రతిపాదనలపై ప్రభుత్వం కీలక సమాలోచనలు చేసింది. ఇప్పటికే ప్రకటించిన మూడు జిల్లాలతో 29 వరకు జిల్లాల సంఖ్య పెరగాల్సి ఉంది. తాజా ప్రతిపాదనలతో 28 జిల్లాలకే పరిమితం చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికే ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన రాయచోటిని మదనపల్లిలో కలిపే దిశగా సమావేశంలో చర్చ జరిగింది. ఇప్పటికే ప్రకటించిన 3జిల్లాలపై అభ్యంతరాలు, ప్రతిపాదనలపై సమీక్షించారు సీఎం. దొనకొండ, కురిచేడును మార్కాపురం జిల్లాలో.. పొదిలిని ఒంగోలు జిల్లాలో కలిపితే ఎలా ఉంటుందని చర్చించారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గూడూరును నెల్లూరులో, రైల్వే కోడూరును తిరుపతిలో కలిపే అంశంపై కసరత్తు చేశారు.(ఆదివారం) మరోసారి సమావేశమై ఎల్లుండి మంత్రివర్గం ముందుకు ప్రతిపాదనలు తీసుకురానుంది మంత్రివర్గ ఉపసంఘం. కేబినెట్ ఆమోదం తర్వాత ఈనెల 31వ తేదీన తుది నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, నారాయణ హాజరయ్యారు.

# జర్నలిస్టుల అరెస్టు కాంగ్రెస్
# నిరంకుశత్వానికి నిదర్శనం



ప్రజల గొంతుక అయిన జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శన మని. ప్రజాస్వామిక పరిరక్షణ అంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లిన నేతలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం నేతల అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు. కొత్త జీవో సాకుతో జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో కోత విధించడం ద్వారా ప్రభుత్వం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం నిరం కుశత్వానికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు.ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేనన్నారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ద్వారా ప్రభుత్వం వారి ఉపాధిని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.జీవోను వెంటనే రద్దు చేయాలి. జర్నలిస్ట్ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని అన్నారు. మారుతి సాగర్, రమేశ్ హజారి, యోగానంద్, విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, కడకంచి వెంకట్ వంటి కీలక నేతలను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను, నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ, అక్రిడిటేషన్ల పునరుద్ధరణ కోసం సాగే పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# త్వరలో కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా భారీ నిరసన సభ

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా త్వరలో పటాన్చెరు కేంద్రంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు.
వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక ట్టాల్లో కనీస వేతనం నిర?యించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని..నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర?యిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మారబోతున్నాయని అన్నారు.
నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరులో నిర్వహించబోయే భారీ నిరసన సభ ప్రతి కార్మికుడు కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా బాటలో భాగంగా ఓడిఎఫ్ కాలనీలో విద్యుత్ అధికారుల పర్యటన

**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: డిసెంబర్ 27 :** ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ విద్యుత్ శాఖ ఏఏఈ వెంకట్రాం రెడ్డి తమ బృందంతో కలిసి శనివారం ఉదయం ఓడిఎఫ్ కాలనీలో పర్యటించారు. ఈ సందరరేగా కాలనీలో విద్యుత్ సరఫరా, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ తదితర అంశాలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఏఏఈ వెంకట్రాం రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార చర్యలు చేపట్టడమే "ప్రజా బాట ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఏఈ వెంకట్ రాంరెడ్డి, సిబ్బంది, హ్యాపీ ఫెదర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. అధికారులు కాలనీ పరిసరాలను పరిశీలించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు కేంద్రంగా నూతనంగా ఏర్పడిన జిహెచ్ఎంసి 46 పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన సురేష్ శనివారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో నూతనంగా విలీనమైన. తెల్లాపూర్, ముత్తంగి, జేపీ కాలనీల పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# జీవో 252. ను వెంటనే సవరించాలి జర్నలిస్టులఅక్రిడేషన్ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలి జర్నలిస్టుల డిమాండ్






**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్**
సంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 ను వెంటనే సవరించాలని సంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే %ఎ% 143 జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలని సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఆందోళన దిగారు. అనంతరం ఆడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.గత ప్రభుత్వ హయాంలో లో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని జర్నలిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని ఇప్పుడు అది రద్దు చేసి. స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులివ్వాలని నిర్వహించడం దారుణమన్నారు.గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలోఅదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు, సర్పంచ్ లకు, పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని కోరారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులుఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే %ఎ% 143 జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, రాష్ట్ర నాయకులు దారాసింగ్ సిహెచ్ పరశురాం, నాగరాజు, క్రాంతి, నగేష్ గౌడ్, కుశాల్ గౌడ్, సంతోష్,శ్రీనివాస్, చిరు,నరేష్, రమేష్ తో పాటు జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణము వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజారి వారి ఆధ్వరంలో మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనం

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజారు వారి ఆధ్వర్యంలో ఈరోజు మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు, అధ్యక్షులు గంధిగా రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది మహిళలు మంత్రాలయము మరియు ఆలంపురి జోగులాంబ శక్తి పీఠాన్ని దర్శించుకున్నారు, అధ్యక్షులు గందిగా రాజు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గురు రాఘవేంద్ర స్వామిని వేడుకున్నారుఈ కార్యక్రమంలో కోశాధికారి అమరాధి రాచన్న,సమాజం సభ్యులు రవి, సురేష్ ,లోకేష్, జగదీశ్వర్, మఠం శివశంకర్ మరియు జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు అన్మిశెట్టి అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ, పల్లవి ,సంధ్యా ,రమా , సావిత్రి, నర్మదా, శిరీష , సరిత, నాగమణి, సవిత,చంద్రకళ, లలిత,సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



తెలంగాణ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలం ఇలంబర్తి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి సూచించారు.శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల జీవితాలను కాపాడటానికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనాల మెయింటెనెన్స్ లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాల గా గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి లోపాల సమస్యలు లేకుండా చూడాలన్నారు.బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు.హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ డ్రైవింగ్ నిషేధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు.
పాఠశాలలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా వర్క్‌షాప్‌లు, సీపీఆర్ శిక్షణ ఇవ్వాలన్నారు. రోడ్లపై తనిఖీలు, స్పీడ్ గన్‌లు, ఆక్రమణల తొలగింపు చేపట్టాలనీ రోడ్డు భద్రత మాసంలో ర్యాలీలు, పోటీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారుప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నెమ్మదిగా నడిపాలన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పకడ్బందీగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహదారి, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**- పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి(ఆంజనేయులు** మెదక్ ట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో శనివారం మహా పడిపూజ మహొూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వైద్య. రాజు పంతులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణంతో దేవాలయం మారుమోగింది.
ఈ మహా పడిపూజ మహొూత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు.పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలపై అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఉండాలన్నారు. స్వామివారి చల్లని చూపు మెదక్ జిల్లా ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం, నాయకులు లింగా రెడ్డి,నగేష్,మెడిశెట్టి.శంకర్,రుక్మా చారి,అయ్యప్ప స్వాములు, అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హల్దీ వాగు నీటి దోపిడీని అరికట్టాలి నాగులాపల్లి రైతుల డిమాండ్

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
నీటి దొపిడి చేస్తున్న సీడ్ పరిశ్రమ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని నాగులపల్లి రైతులు ఆరోపించారు. తూప్రాన్ మండలం నాగులపల్లి శివారులో గల హైటెక్ సిడ్స్ పరిశ్రమ వారు తమ సీడ్ ఫామింగ్ కు అక్రమంగా హల్దీ వాగు నుండి నీటిని తరలిస్తున్నారని రైతులు వాపోయారు. రైతుల యాసంగి పంటలకోసం ప్రభుత్వం హల్దీ వాగులో నీటిని విడుదల చేస్తే ప్రవేటు సీడ్ పరిశ్రమ అడ్డగోలుగా నీటిని తరలించడం వల్ల యాసంగి రైతుల పంట కాలానికి నీటి ఇబ్బంది ఏర్పడుతుంది అని అన్నారు. అధికారులు స్పందించి అక్రమ నీటి సరఫరా తరలిస్తున్న పరిశ్రమ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని





## రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తాం: జిల్లా నూతన అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్

- ఘనంగా మేడ్చల్ జిల్లా మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం







**మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా** మున్నూరు కాపు నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం కీసరగుట్టలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా మున్నూరుకాపు సంఘం పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్‌తో పాటు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, ముఖ్య సలహాదారులు, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంతో పాటు కులానికి, సమాజానికి సమయం కేటాయించాలని, వ్యక్తిగా కాకుండా శక్తిగా ఎదగాలని సూచించారు. సేవ చేసే వారికి పదవులు ఇచ్చి గౌరవించాలని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కమిటీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. త్వరలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ఇన్‌చార్జిగా మామిండ్ల శ్రీనివాస్ పటేల్‌ను ప్రకటించారు. వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న మున్నూరుకాపు నాయకులు ఐక్యంగా ఉండాలని, ఎన్నికల్లో మనవాళ్లు నిలబడితే ఒక్కరినే పోటీలో నిలిపి గెలిపించేలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. తన శేష జీవితాన్ని కుల సేవకే అంకితం చేస్తానని అన్నారు. జిల్లా నూతన అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ కులానికి ఎవరూ పెద్ద కాదని, అందరూ సమానమని అన్నారు. ఐకమత్యంతో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అందరి సమన్వయంతో మేడ్చల్ జిల్లా కమిటీని ఆదర్శంగా నిలుపుతామని తెలిపారు. మామిండ్ల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని, అందరం సహకరిస్తామని అన్నారు. కుల పెద్ద బుద్ధి సత్తయ్య పటేల్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల్లో మున్నూరుకాపులకు వివక్ష జరుగుతోందని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఒక్కరే పోటీ చేసేలా అవగాహన కల్పించి గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, మామిండ్ల శ్రీనివాస్ పటేల్, యంజాల పద్మయ్య పటేల్, ఇందూరి తిరుపతి పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, కీసర సంఘం అధ్యక్షుడు మహేందర్ పటేల్, కర్ర వెంకన్న పటేల్, మండల ఈశ్వరయ్య పటేల్, కటికం రాజు పటేల్, సింగం పవన్ కుమార్ పటేల్, సింగం రాజు పటేల్, పుప్పాల వెంకటేశ్వర్లు పటేల్, నగ్గిడి శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ లో జగ్గారెడ్డి మీడియా సమావేశం

- రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేయండి.. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని కాపాడుకోండి





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ నుండి 20 మంది ఎంపి లను గెలిపించండి...
రూ.2.50 లక్షల కోట్ల వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకొండి
విజయవాడ లో మీడియా సమావేశం లో జగ్గారెడ్డి, ఏపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ అలీ
విశాఖ ఉక్కు... ఆంధ్రుల హక్కు అనే నినాదానిది ఒక చరిత్ర
విశాఖ స్టీల్ ఆంధ్రుల హక్కు.. దానిని కాపాడుకోవాలి
విశాఖ ఉక్కు ఉద్యమం వల్లే వెంకయ్య నాయుడు జాతీయ స్థాయి నేత గా ఎదిగారు
14 వేల కోట్ల తో ఇందిరా గాంధీ ప్రారంభించిన విశాఖ ఉక్కు కర్మాగారం ఇప్పుడు రూ.2.50 లక్షల కోట్ల సంపద కు చేరింది
విలువైన విశాఖ ఉక్కు పై మోడీ కన్నుపడింది.. దురుద్దేశ్యంతో ఎవరికో కట్టబెట్టాలని కుట్రలు చేస్తున్నారు
విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటం లో మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్ర బాబులు ఇద్దరూ ఫెయిల్ అయ్యారు
మోడీ కి సన్నిహితంగా ఉండే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖ కు వెళ్లి కార్మికులను కలిశారు.. కానీ ఫలితం లేదు
ఏపి లో ఇంతమంది నాయకులు ఉండి కూడా స్టీల్ ప్లాంట్ ను కాపాడలేరా?
జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పార్టీల ఎంపి లు ఉక్కు కర్మాగారం కోసం పోరాటం చేయాలి.. కర్మాగారాన్ని కాపాడుకోవాలి
రెండు రాష్ట్రాల్లో పార్టీ నష్టపోతుందని తెలిసినా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర విభజన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ... ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడి మాట నిలబెట్టుకుంటుంది
2029 లో ఏపి నుండి 20 మంది ఎంపి లను గెలిపించండి...
రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు
స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోతుంది
విభజన సమయం లో నేను ఒక్కడినే విభజన చేయకండి అని చెప్పానుఅందుకే ఏపి లో మాట్లాడేందుకు నాకు పూర్తి రైట్స్ ఉన్నాయినేను విలువలతో కూడిన రాజకీయాలు చేస్తా.. నాకు ఏపి అభివృద్ధి కుడా ముఖ్యం
కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నాడు.. జగన్ కేసీఆర్ ఇంటికి వచ్చి కోడి కూర తిన్నాడు
మా సీఎం రేవంత్ రెడ్డి అంత దిగజారి వ్యవహరించరు
రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి.. ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే నా ఆకాంక్ష
తెలంగాణ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది ఒక చరిత్ర
ఆనాడు ప్రజల భాగస్వామ్యం తో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేశారు
గుంటూరు నుండి విశాఖ వెళ్లి ఆ ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేశారు
1970లో ఇందిర గాంధీ విశాఖ స్టీల్‌ప్లాంట్ పై పార్లమెంటు లో ప్రకటించారు
ఇచ్చిన మాట ప్రకారం విశాఖస్టీల్ ఫ్లాంట్ ను కాంగ్రెస్ జాతికి అంకితం చేసింది
14 వేలకోట్లు తో ఏర్పాటు చేసిన స్టీల్ ఫ్లాంట్ వల్ల విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందింది
వేలు, లక్షల కుటుంబాలు స్టీల్ ప్లాంట్ పై ఆధారపడి జీవనం సాగించారు
ఆనాటి ఉద్యమం ద్వారా అనేక మంది నాయకులుగా ఎదిగారు
వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా ఎదిగారు
యూ.పి.ఎ ప్రభుత్వం లో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ఫ్లాంట్ ను కాపాడుతూ వచ్చారు
14 వేలకోట్లతో ప్రారంభించిన స్టీల్ ఫ్లాంట్ విలువ నేడు రెండున్నర లక్షలకోట్ల సంపద కు చేరింది
దీనిపై మోడీ కన్నుపడటంతో ఎవరికో కట్టపెట్టాలనే దురుద్దేశం తో కుట్రలు మొదలయ్యాయి
బిజెపి ప్రభుత్వం ఏర్పడే సమయానికి మన రాష్ట్రం విడిపోయింది
జన వల్ల ఎపిలో కాంగ్రెస్ ను పూర్తిగా ప్రజలు ఓడించారు
విభజన అనంతరం చంద్రబాబు, జగన్ లు సిఎంగా చేశారు
ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సిఎం అయ్యారు... అయినా విశాఖ స్టీల్ ఫ్లాంట్ ను కాపాడటం లేదు
పోలీసులు ఏ ప్రభుత్వం ఉంటే వారికే వత్తాసు పలుకుతున్నారు
మోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు
రెండు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ స్టీల్ ఫ్లాంట్ కూడా కట్టపెట్టేలా కుట్రలు చేస్తున్నారు
ఈ విషయంలో మాజీ సిఎం జగన్ ఎందుకు మాట్లాడరు
మోడీకి దోస్తీ ఉన్న జగన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపలేదే
ఢిల్లీలో ప్రధాని మోడీ అయినా.. ఎపిలో పాలకులు మారినా...స్టీల్ ఫ్లాంట్ ను ఆపలేక పోయారు
ప్రతిపక్షం లో ఉన్న సమయంలో మాత్రం కార్మికులు శిబిరాలకు వెళ్లి మద్దతు తెలిపారు
డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కూడా విశాఖ వెళ్లి కార్మికులు ను కలిశారు.
మోడీ కి పవన్ కళ్యాణ్ ఇంకా సన్నిహితంగా మెలిగే వ్యక్తి
ఇంతమంది ఉండి కూడా స్టీల్ ఫ్లాంట్ ను కాపాడలేరా
ప్రజలను మోసం చేసేందుకి ఎన్నో కుట్రలు చేస్తన్నారు
మా సోనియా గాంధీ రాజకీయంగా నష్ట పోతామని తెలిసి కూడా విభజన చేసి మాట నిల పెట్టుకున్నారు
విశాఖ స్టీల్ ఫ్లాంట్ ... ఆంధ్రుల హక్కు... దానిని కాపాడుకోవాలి
చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ పార్టీ ల ఎం.పి లు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పై పోరాటం చేసి కాపాడాలి
రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఈ స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుంది
హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్... ఇప్పుడు స్టీల్ ఫ్లాంట్ ను కాపాడి మాట నిలబెట్టుకుంటుంది
2029 ఎన్నికలలో కాంగ్రెస్ కు 25 ఎంపి సీట్లు ఇచ్చేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరుతున్నాం
రాష్ట్ర విభజన వల్ల ఎపికి జరిగిన మేలు ఏంటో త్వరలోనే అన్నీ చెబుతా
ఎపిలో 20 మంది కాంగ్రెస్ ఎంపిలను గెలిపించండి.. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు
స్టిల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిచిపోతుంది
రాష్ట్ర విభజన కు అనుకూలంగా చంద్రబాబు, జగన్ లు లేఖ లు ఇచ్చారు
ఆరోజు ఒక్క జగ్గారెడ్డి మాత్రమే విభజన చేయకండి అని చెప్పారు
అందుకే నాకే ఇక్కడ మాట్లాడేందుకు పూర్తి రైట్స్ ఉన్నాయి
మాట మార్చిన మీ చంద్రబాబు, జగన్ కూడా మాట్లాడే అర్హత లేదు
నేను విలువలు తో కూడిన రాజకీయాలు చేస్తా... నాకు ఈ రాష్ట్రం అభివృద్ధి కూడా ముఖ్యం
ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు పై ఉన్నత స్థాయిలో చర్చ జరగాలి
నీటి ప్రాజెక్టు లు, కేటాయింపులపై ఇరు రాష్ట్రాల సిఎం లు కూర్చుని మాట్లాడుకుంటారు
గతంలో కేసిఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నాడు
జగన్ హైదరాబాద్ లోకేసిఆర్ ఇంటికి వచ్చికోడి కూర తిన్నాడు
మా సిఎం రేవంత్ రెడ్డి మాత్రం అంత దిగజారి వ్యవహరించరు
ప్రభుత్వ పరంగా సిఎం లు, ఆశాఖ మంత్రులు చర్చించాల్సిన అంశాల పై నేను ఏమీ మాట్లాడను
గతంలో జగన్, కేసిఆర్ లు వీటి పై ఎప్పుడైనా చర్చ లు చేశారా...
మీడియా వాళ్లు వారిని ఎందుకు ప్రశ్నించలేదు
రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి, ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే నా ఆకాంక్ష...

## యు జి డి పనులు ప్రారంభించినా స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా కాప్ర మండలం 20 లక్షల రూపాయల నిధులతో ఏ ఎస్ రావు నాగర్ డివిజన్ పరిధిలోని విజయపూరి కాలని అలాగే సుభాస్ చంద్ర నాగర్ లో యు జి డి పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి ఈ సతీష్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి(ఆంజనేయులు )**
విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించ ాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ .శ్రీనివాసరావు, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహిం చాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహారీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను కలిసిన దొంతాన్ పల్లి సర్పంచ్ అబ్దుల్ అజీజ్.

- ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలం దొంతాన్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ అబ్దుల్ అజిత్ మహమ్మద్ శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ తో పాటు గ్రామ ఉపసర్పంచ్ బాసుపల్లి బాలకృష్ణ, వారితోపాటు వార్డు సభ్యులు ప్రభాకర్, అనిల్ గౌడ్, డేవిడ్, చిట్టి రాజు, గీతా శ్రీనివాస్ వారి అనుచరులు పదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వనదుర్గా మాత కు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్...., ఆలయ ఈవో.. అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి నగర్‌లో విద్యుత్ బస్తీబాట ప్రత్యేక డ్రైవ్

**- బకాయిలు ఉన్న వినియోగదారుల కనెక్షన్లు కట్**
**- బిల్లు వచ్చిన 14 రోజుల్లో చెల్లించకపోతే నోటీసుల్లేకుండా డిస్‌కనెక్షన్ విద్యుత్ అధికారులు హెచ్చరిక**











**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**
విద్యుత్ బకాయిల వసూలును మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమాన్ని వారం లో మూడు రోజుల పాటు మంగళవారం, గురువారం, శనివారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పేయి నగర్‌లో ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ఈ డ్రైవ్‌లో డివిజనల్ ఇంజనీర్ (డీఈ), అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), లైన్ ఇన్స్పెక్టర్, ఆర్టిజన్లు పాల్గొని బస్తీబాట నిర్వహించారు.
డ్రైవ్ సందర్భంగా విద్యుత్ బకాయిలు ఉన్న వినియోగదారుల వివరాలను పరిశీలించి, బిల్లులు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ, ప్రతి నెల బిల్లు వచ్చిన తేదీ నుంచి 14 రోజుల్లోపు తప్పనిసరిగా బిల్లు చెల్లించాలని వినియోగదారులను కోరారు. నిర్ణీత గడువులో బిల్లు చెల్లించని పక్షంలో ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా కొనసాగాలంటే వినియోగదారులు సమయానికి బిల్లులు చెల్లించి శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ బస్తీబాట కార్యక్రమం ద్వారా బకాయిల వసూళ్లు వేగవంతమవుతాయని, ప్రజల్లో అవగాహన పెరుగుతుందని వారు తెలిపారు.

# కొత్తపల్లి సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ఏ. బాల్వంత్ రెడ్డి ని ఉప సర్పంచ్ కే. లక్ష్మణ్ ను శనివారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తాజోద్దీన్,నాయకులు టి. శ్రీనివాస్, ఎండీ అలీ, జహంగీర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పైరవీల జాతర




**సిటీబ్యూరో, డిసెంబర్ 27)**: డిప్యూటీ కమిషనర్ల బదిలీల్లో కొన్ని 'ముఖ్య'నేత అనుచరుల కనుసైగల్లో జరిగాయన్న చర్చ మరువ ముందే టౌన్ ప్లానింగ్ పోస్టింగ్‌లపై కన్నేసినట్లు జీహెచ్‌ఎంసీ అధికార వర్గాల్లో ప్రస్తుతం హాట్ హాట్‌గా చర్చ జరుగుతున్నది. వచ్చే రెండు రోజుల్లోగా 60 సర్కిళ్లకుగానూ ఏసీపీల నియామకానికి కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో పైరవీల జాతర తెరమీదకు వచ్చినట్లు చర్చ జరుగుతున్నది. కొత్తగా ఏర్పాటైన జోన్లలో తిష్ట వేసేందుకు 'అక్షయపాత్ర' వంటి సర్కిళ్లలో పోస్టింగ్‌ల కోసం కొంద రు ఏసీపీలు తమకున్న రాజకీయ బలబలాలను ప్రదర్శించి ఎలాగైనా కోరుకున్న సీటు దక్కించుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారన్నది ప్లానింగ్ విభాగంలో చర్చ జరుగుతున్నది.నార్సింగి, దుండిగల్, మాదాపూర్, బోడుప్పల్, అల్వాల్, నిజాంపేట,కొంపల్లి , ఘట్‌కేసర్ లాంటి శివారు సర్కిళ్లలో అత్యధికంగా నిర్మాణాలు వస్తుండడంతో ' కమిషన్ల' పంట పండుతుందని ఆశావహులు లెక్కలు వేసుకుని మరీ కొత్త పోస్టింగ్‌లపై ఒత్తిడి తెచ్చేందుకు సన్నద్ధమయ్యారని వాదనలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా కొత్తగా ఏర్పడిన జోన్లు, సర్కిళ్లలో భారీగా ఏసీపీ స్థానాలు భర్తీ చేయాల్సి ఉంది. జీహెచ్‌ఎంసీలో ప్రస్తుతం 72 మంది ఏసీపీలు అవసరం ఉండగా, కేవలం దాదాపు 35 మంది మాత్రమే ఉన్నారు.
ఇప్పటికే అక్రమ నిర్మాణాల నియంత్రణ, న్యాయపరమైన కేసులు, నోటీసులు, క్షేత్రస్థాయి పర్యటనలు, అనుమతులు, భూ సేకరణ, సమావేశాలతో పనిభారంతో టౌన్ ప్లానింగ్ విభాగం సతమతమవుతున్నది. అయితే కొత్తగా ఏర్పడిన 30 సర్కిళ్లు, ఆరు జోన్లలో సీపీలు, ఏసీపీల నియామకం చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఏసీపీలకు రెండు సర్కిళ్లతో అదనపు బాధ్యతలు మోయక తప్పని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఏసీపీ స్థానాల భర్తీకి యమ డిమాండ్ ఉండడంతో కోరుకున్న సర్కిల్‌ను ఎలాగైనా దక్కించుకునేందుకు సిద్ధమవుతుండడం, ఇందుకు 'ముఖ్య'నేత అనుచరుడు ఇప్పటికే రంగంలోకి దిగడం ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమైంది. మొత్తంగా ఈ నెల 29న ఏసీపీలు పెద్ద ఎత్తున బదిలీలు ఉండే అవకాశాలు ఉన్నాయి. పారదర్శకంగా బదిలీలు జరుగుతాయా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే..!!

# ఘట్కేసర్ కు నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినా వాణి రెడ్డి

**- గతం లో నాగారం కమిషనర్ గా వాణి రెడ్డి.**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ**







**న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం, పోచారం, ఏదులబాద్, వర్డ్ లతో ఘట్‌కేసర్ సర్కిల్ గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా నే ఘట్కేసర్ కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా వాణి రెడ్డి శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతం లో నాగారం మున్సిపాలిటీ కమిషనర్ గా సేవలందించారు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధిత ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టినా అనంతరం వాణి రెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే పాలన ను అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట సువ్యవస్థల పటిష్టతకు కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ స్పందన ఉండే విధంగా పనిచేస్తామని అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్‌ను శాంతియుతంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఆకృత్యాలు.. వేధింపులు.. మహిళలపై పెరిగిన దారుణాలు

**హైదరాబాద్** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది మహిళలు, చిన్నారులపై నేరాలు పెరిగాయని సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ 15 శాతం తగ్గగా, హైదరాబాద్ కమిషనరేట్‌లో కేసుల సంఖ్య 2024తో పోలిస్తే 14 శాతం తగ్గిందని చెప్పారు. నగరంలో మొత్తం 2024లో 35,944 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 30,690 కేసులు నమోదు అయినట్లు చెప్పారు. అలాగే సైబర్‌క్రైమ్‌పై అవగాహన పెంచడంతో ఈసారి నేరాలు తగ్గాయని తెలిపారు. సోషల్‌మీడియాలో అన్ని నేరాలపై దాదాపుగా అవగాహన కార్యక్రమాల ద్వారా యువతకు, ప్రతీ ఒక్కరికీ నేరం జరిగే తీరును వివరిస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది సైబర్ క్రైమ్ నేరాలు నగర పరిధిలో మొత్తం 3,735 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. పెట్టుబడి మోసాలకు సంబంధించి 740 కేసులు, మ్యాట్రిమోనీ మోసాలు 12, వాట్సాప్ డీపీ మోసాలు 8, జాబ్‌పేరుతో మోసాలు 43, ఓటీపీ మోసాలు 458 నమోదైనట్లు వెల్లడించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో 26,379 ఫిర్యాదులు అందాయని, రూ. 319 కోట్లు నష్టం జరగగా అందులో రూ. 54కోట్లను హోల్డ్ చేసినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం కంటే సైబర్‌నేరాలు 8 శాతం తగ్గినట్లు సజ్జనార్ పేర్కొన్నారు. సైబర్‌క్రైమ్ బృందాలు మెరుగుగా పనిచేయడంతో ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులను అరెస్ట్ చేశామని చెప్పారు. ప్రతీ మంగళ, శనివారాల్లో ప్రజల్లోకి వెళ్లి అవగాహన తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, దీనికి మంచి స్పందనే ఉన్నా.. అత్యాశకు హద్దు ఉండదని, ఇందులో భాగంగానే కొంతమంది సైబర్‌నేరస్తుల బారిన పడుతున్నారన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనులూ ఎక్కువే!ఇక ట్రాఫిక్ విషయానికొస్తే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారిందని సజ్జనార్ తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనుల సంఖ్య బాగా పెరిగిందన్నారు. హెల్మెట్ లేకుండా, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, డేంజరస్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జంపింగ్, సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించినవి ఇలా దాదాపు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన కేసులు గతేడాదితో పోలిస్తే పెరిగాయని చెప్పారు. ఈసారి మైనర్ డ్రైవింగ్ కేసులు విపరీతంగా పెరిగాయని, గత సంవత్సరం 3,283 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 7,808 కేసులు నమోదు చేయగా, 70.61 లక్షలు పెనాల్టీగా వసూలు చేశామని, 1,455 మందికి సంబంధించిన వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేశామని, మరో 3,378 రిజిస్ట్రేషన్ల రద్దుకు రిక్వెస్ట్ పంపామని వెల్లడించారు.
52,803 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా 126 ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల కేసులు 2,679 నమోదు కాగా 294 మంది మృతిచెందారని, అందులో 105 మంది పాదచారులేనని తెలిపారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**- రూ.1 కోటి 25 లక్షలతో ఉప్పల్ న్యూ భారత నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి , పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో కోటి 25లక్షల తో సీసీ రోడ్లు నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ మరియు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే న్యూ భారత నగర్ కాలనీ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పూస మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనక రెడ్డి ,బండి మల్లారెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్ ,గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి, సుగామంచి చౌడమ్మా, గుండ్లపల్లి మాలతి,తుంగ వెంకటమ్మ మరియు అన్నపురెడ్డి వెంకటరెడ్డి పంగ నరసింహారెడ్డి,దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి,, రవి యాదవ్ మీశ్రీ లాల్ గొందే, కే వెంకట సుబ్బారావు మరియు న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆయన చేపలు తిన్నారు ఈయన కోడి కూర తిన్నారు జగన్, కేసీఆర్‌లపై జగ్గారెడ్డి సెటైర్లు



**విజయవాడ, డిసెంబర్ 27:** మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సెటైర్లు విసిరారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలపై ఉన్నత స్థాయిలో చర్చ జరగాల న్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపులపై ఇరు రాష్ట్రాల సీఎంలు కూర్చుని మాట్లాడుకుంటారని తెలిపారు. గతంలో కేసీఆర్.. జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని.. జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చికోడి కూర తిన్నారంటూ సెటైరికల్ కామెం ట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం అంత దిగజారి వ్యవహ రించరని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా సీఎంలు, ఆశాఖ మంత్రులు చర్చించాల్సిన అంశాలపై తానేమీ మాట్లాడనని తెలిపారు. గతంలో జగన్, కేసీఆర్‌లు వీటిపై ఎప్పుడైనా చర్చలు చేశారా అని ప్రశ్నించారు. మీడియా వాళ్లు వారిని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని, ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.అది ఒక చరిత్ర.జగ్గారెడ్డి ఇంకా మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది ఒక చరిత్రన్నారు. ఆనాడు ప్రజల భాగస్వామ్యంతో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేశారని తెలిపారు. గుంటూరు నుంచి విశాఖ వెళ్లి ఆ ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేశారని గుర్తుచేశారు. 1970లో ఇందిర గాంధీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై పార్లమెంటులో ప్రకటించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాంగ్రెస్ జాతికి అంకితం చేసిందని చెప్పుకొచ్చారు. రూ.14 వేల కోట్లతో ఏర్పాటు చేసిన స్టీల్ ప్లాంట్ వల్ల విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. వేలు, లక్షల కుటుంబాలు స్టీల్ ప్లాంట్‌పై ఆధారపడి జీవనం సాగించారన్నారు. ఆనాటి ఉద్యమం ద్వారా అనేక మంది నాయకులుగా ఎదిగారని తెలిపారు. వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా ఎదిగారని అన్నారు.జగన్ ఎందుకు మాట్లాడరు.యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతూ వచ్చారన్నారు. రూ.14 వేల కోట్లతో ప్రారంభించిన స్టీల్ ప్లాంట్ విలువ నేడు రెండున్నర లక్షల కోట్ల సంపదకు చేరిందని వెల్లడించారు. దీనిపై మోదీ కన్నుపడటంతో ఎవరికో కట్టపెట్టాలనే దురుద్దేశంతో కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడే సమయానికి రాష్ట్రం విడిపోయిందన్నారు. విభజన వల్ల ఏపీలో కాంగ్రెస్‌ను ప్రజలు పూర్తిగా ఓడించారన్నారు. విభజన అనంతరం చంద్రబాబు, జగన్‌లు సీఎంగా చేశారని.. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యారన్నారు. పోలీసులు ఏ ప్రభుత్వం ఉంటే వారికే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. రెండు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ స్టీల్ ప్లాంట్ కూడా కట్టపెట్టేలా కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో మాజీ సీఎం జగన్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. సోనియా గాంధీ రాజకీయంగా నష్టపోతామని తెలిసి కూడా విభజన చేసి మాట నిలపెట్టుకున్నారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ... ఆంధ్రుల హక్కు అని.. దానికి కాపాడుకోవాలని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# డ్రగ్స్ కేసు తప్పించుకున్న నటి సోదరుడు పోలీసుల గాలింపు

**హైదరాబాద్, డిసెంబర్ 27:** మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వీల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే




టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# యాన్యువల్ క్రైమ్ రిపోర్టు-2025 విడుదల సంచలన విషయాలు వెల్లడించిన సజ్జనార్



**హైదరాబాద్:** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది (2025 నేరాలు తగ్గినట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ సజ్జనార్ తెలి పారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 15 శాతం క్రైమ్ రేట్ తగ్గిందని వెల్లడించారు. కానీ, మహిళలు, చిన్నారులపై మాత్రం నేరాలు పెరిగినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావే శం నిర్వహించిన సీపీ సజ్జనార్.. 2025 యాన్యువల్ క్రైమ్ రిపోర్టును విడుదల చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ 15 శాతం తగ్గగా.. హైదరాబాద్ కమిషనరేట్‌లో కేసుల సంఖ్య 2024తో పోలిస్తే 14 శాతం తగ్గిందని చెప్పుకొచ్చారు. మహిళలపై నేరాల సంఖ్య పెరిగిందని.. 2024 సంవత్సరంతో పోలిస్తే 6 శాతం మేర పెరిగిందని తెలిపారు.చిన్న పిల్లలపై నేరాల( ఫోక్సో కేసులు) విషయంలోనూ గతేడాదితో పోలిస్తే 27 శాతం పెరిగినట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. సైబర్ క్రైమ్ నేరా లు గతేడాదితో పోలిస్తే 8 శాతం తగ్గాయని.. మొత్తం 2,286 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ మోసాలకు సంబంధించి 740 కేసులు, మ్యాట్రిమోని మోసాలు-12, వాట్సాప్ డీపీ మోసాలు-8, జాబ్ పేరుతో మోసాలు-43, ఓటీపీ మోసాలు-458 కేసులు నమోదైనట్లు సజ్జనార్ వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే రేప్ కేసులు తగ్గాయని.. మొత్తం 405 కేసులు నమోదైనట్లు తెలిపారు. 2024తో పోలిస్తే హత్య కేసులు తగ్గాయని.. 69 కేసులు రికార్డైనట్లు ఆయన పేర్కొన్నారు. కిడ్నాపింగ్ కేసుల విషయంలోనూ పోయిన సంవత్సరంతో పోలిస్తే తగ్గాయని.. 166 మాత్రమే నమోదు అయ్యాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై 3,190, చీటింగ్ 4,536 కేసులు రికార్డ్ అయ్యాయని తెలిపారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి గతేడాదితో పోలిస్తే కేసులు పెరిగాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ వ్యవహారంలో ఈ ఏడాది 368 కేసులు నమోదయ్యాయని.. 2,690 మంది నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో 26,379 ఫిర్యాదులు అందాయని.. రూ.319కోట్లు నష్టం, రూ.54 కోట్లను అధికారులు హోల్డ్ చేసినట్లు తెలిపారు. క్రైమ్ విషయంలో కమిషనరేట్ పరిధిలో మొత్తం 19,831 కేసులు నమోదయ్యాయని.. కోర్టులో 4,463మందికి శిక్షలు ఖరారైనట్లు తెలిపారు.ఇక, ట్రాఫిక్ విషయానికొస్తే.. సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు గతేడాదితో పోలిస్తే పెరిగాయని.. మొత్తం 1,26,140 కేసులు రికార్డైనట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2024తో పోలిస్తే తగ్గి 49,732 కేసులు నమోదైనట్లు చెప్పారు. మొత్తం 52,803 మందికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్స్ కేసులు భారీగా పెరిగాయని.. 7,808 నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల కేసులు 2,679 నమోదు అవ్వగా 294మంది మృతిచెందారని.. 2,950మందికి గాయాలైనట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో పాదచారులు 105మంది మృతిచెందగా.. 788 మందికి గాయపడినట్లు చెప్పారు. భరోసా సెంటర్ ద్వారా 2025లో 85 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు.షీటీమ్స్‌కు సంబంధించి 1,114 కేసులు నమోదు అవ్వగా.. 3,817 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కింద 896 మంది పిల్లలను రెస్క్యూ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆపరేషన్ ముస్కాన్ పేరుతో మొత్తం 1,247 మందిని రక్షించినట్లు చెప్పారు. హైదరా బాద్‌లో క్రైమ్ రేట్ పెరిగిందంటూ తెలంగాణ మాజీ ముఖ్యమ ంత్రి కేసీఆర్ చేసిన కామెంట్ పైనా సీపీ సజ్జనార్ స్పందించారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్లోనే ఉందని.. గతంతో పోలిస్తే క్రైమ్ రేట్ తగ్గిందని చెప్పుకొచ్చారు. ఒక్క సెన్సేషనల్ కేసుతో క్రైమ్ పెరిగినట్లు కాదని ఈ సందర్భంగా సజ్జనార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో పోలిస్తే హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్, క్రైమ్ రేట్ అదుపులోనే ఉందని చెప్పారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఖాయమా : దానం నాగేందర్



**ఖైరతాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపులు, ఉపఎన్ని కల చర్చలు జోరందుకున్న తరుణంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతని చ్చారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు పూర్తి ధైర్యం ఉందని.. ఆ బలం తన వెన్నంటి ఉండే కార్యకర్తల ద్వారా నే వచ్చిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అండ తోనే తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. ఒకవేళ ఉపఎ న్నిక వస్తే ఖైరతాబాద్ గడ్డపై మళ్లీ గెలిచి చూపిస్తానని సవాల్ విసిరారు.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం గత కొంత కాలంగా అనేక మలుపులు తిరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై ఖైరతాబాద్ నుండి విజయం సాధించిన ఆయన.. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారడమే కాకుండా.. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. అయితే.. అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయకుం డానే మరో పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యా దు చేసింది. ఈ 'అనర్హత పిటిషన్' వ్యవహారం ప్రస్తుతం న్యాయ స్థానంలో ఉండటంతో ఏ క్షణమైనా ఉపఎన్నికలు రావచ్చనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలోనే దానం నాగేందర్ బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజా స్వామ్యంలో ముఖ్యమంత్రి పదవికి ఇచ్చే కనీస గౌరవాన్ని బీఆర్ ఎస్ నేతలు మరిచారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రాధినేతను ఏకవచనంతో అగౌరవం గా మాట్లాడటం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ఎదుటివారిపై విమర్శలు చేసేటప్పు డు, ప్రతివిమర్శలను కూడా తట్టుకునే శక్తి ఉండాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విపక్షాలు బురదజల్లుతున్నాయని ఆయన ఆరోపించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో తనకున్న పట్టును నిరూపించుకో వడానికి దానం సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. కోర్టు తీర్పు ఎలా ఉన్నా.. ఒకవేళ ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆయన తన క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. ఒకవేళ రాజీనామా చేయాల్సి వస్తే.. అది తనకు రాజకీయంగా నష్టం కాదని ప్రజల ఆశీర్వాదం తనకే ఉంటుందని ఆయన భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఖైరతాబాద్‌లో రాజకీయ వేడిని మరింత పెంచాయి.

# వేములవాడలో అక్రమ దర్శనాల దందా ఏడుగురిపై కేసు నమోదు



**రాజన్న సిరిసిల్ల జిల్లా :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో కొందరు వ్యక్తులు భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్ప డుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు 'బ్రేక్ దర్శనం' చేయిసా మంటూ నమ్మించి, వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. భీమేశ్వర ఆలయ పరిసరాల్లో ఈ అక్రమ వసూళ్లు జరుగుతుండగా, అప్రమత్తమైన ఆలయ భద్రతా సిబ్బంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై ఆలయ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. భక్తులను మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్న ఏడుగురు వ్యక్తులపై వేములవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. సాధారణంగా పండగలు, సెలవు దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటాన్ని గమనించి, క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన పనిలేకుండా త్వరగా దర్శనం చేయిస్తామని ఈ ముఠా భక్తులను ప్రలోభపెడుతున్నట్లు విచారణలో తేలింది. ఇలాంటి అక్రమ పద్ధతుల ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది కలగడమే కాకుండా, ఆలయ నిబంధనలకు విఘాతం కలుగుతోందని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు పోలీసులు భక్తులకు కీలక విన్నపం చేశారు. ఆలయ ప్రాంగణంలో లేదా బయట ఎవరైనా బ్లాక్ టికెట్లు అమ్ముతున్నా, త్వరగా దర్శనం చేయిస్తామని డబ్బులు అడిగినా వారి మాటలు నమ్మవద్దని సూచించారు. దర్శనం కోరుకునే వారు కేవలం దేవస్థానం ఏర్పాటు చేసిన అధికారిక కౌంటర్లలో మాత్రమే టికెట్లు కొనుగోలు చేయాలని కోరారు. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో కూడా నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.

# బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయింది



**రాయపోల్, డిసెంబర్ 27:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గొల్లపల్లి, ఉదయాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూపాల్, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, వార్డు సభ్యులు సత్తయ్య, కనకయ్య, రవి, నాయకులు కుమార్, మహేష్, కనకయ్య స్వామి, నర్సింలు స్వామి తదితరులు హైదరాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలతో బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీ యత కోల్పోయిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని అమలు చేసిన పార్టీ బీఆర్ ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు, సంక్షేమ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొం దని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుం టున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులందరూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం'ని, అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హన్మండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్‌కు మరొకరు బలి



**మేడ్చల్, డిసెంబర్ 27:** జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నా డు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది.ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# సూర్యాపేట జిల్లా 113 గ్రామాలకు తాగునీరు బంద్ 25 రోజులుగా



**సూర్యాపేట జిల్లా:** తెలుగు రాష్ట్రాలకు జీవనాధారమైన కృష్ణానది నీరు తీవ్ర కాలుష్యానికి గురవుతోంది. నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని, పారిశ్రామిక వ్యర్థాలను నిర్లక్ష్యంగా వదలడం వల్ల తాగునీటికి కూడా పనికిరాని దుస్థితి ఏర్పడింది. దీనితో సూర్యా పేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవ ర్గంలోని 113 గ్రామాలకు గత 25 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి ంది. దీంతో ఈ జిల్లాలో సాగునీరు, తాగునీటి అవసరాల కోసం కృష్ణా నదిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. కృష్ణానదిని కాపాడాలని, కాలుష్యాన్ని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని నేరుగా నదిలోకి వదిలేస్తున్నారు. అంతేకాకుండా, రాత్రివేళల్లో పారిశ్రామిక వ్యర్థాలను, రసాయనాలను తీసుకువచ్చి రహస్యంగా నదిలో కలుపుతున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల కృష్ణానీరు తాగడానికి కూడా పనికిరాకుండా పోతోంది. ఈ జిల్లాలో గత 25 రోజులుగా 113 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఆయా గ్రామాల్లోని వేలాది కుటుంబాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. నదిని శు భ్రపర్చాలని, కాలుష్యానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇదిలా ఉంటే.. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ నిర్వహణ పనుల కారణంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సుమారు 36 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ తతంగం ఎన్నాళ్ల నుంచి జరుగుతుందని, తాజాగా ఓ సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్‌ని పట్టుకున్న స్థానికులు అధికారులకు అప్పగించారు. అలానే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. తాగే నీళ్లలో మనుషుల వ్యర్థాలు అన్‌లోడ్ వ్యవహారంపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు)పై విమర్శలు చేస్తున్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**కోదాడ, డిసెంబర్ 27 :** ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగానూ చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శ ంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశ, విదేశాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కోసం ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమర్రి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ పాల్గొన్నారు.

# తిరుమల వైకుంఠ ద్వార దర్శనం



**తిరుపతి:** ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న మాట్లాడారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు.టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# వైసీపీ కార్యకర్తల వీరంగం జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం



**పశ్చిమ గోదావరి జిల్లా డిసెంబర్ 27:** పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. (శుక్రవారం) రాత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం ఉన్న ఫ్లెక్సీ వద్ద మేకపోతును నరికి, ఆ రక్తంతో వైఎస్ జగన్‌కు రక్తాభిషేకం చేశారు. ఓ కార్యకర్త మేక తల పట్టుకుని వీరంగం సృష్టించాడు. జగన్ పుట్టినరోజు (డిసెంబర్ 21) జరిగి ఆరు రోజులు దాటినా, '2029లో గంగమ్మ జాతర రప్ప రప్ప' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జంతు హింస చట్టం కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి జంతు బలి ఘటనలు జరిగి, అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఈ చర్యలు స్థానిక ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఇలాంటి రాజకీయ వేడుకలు శాంతియుతంగా జరపాలని అధికారులు సూచిస్తున్నారు.

# నడిరోడ్డుపై నిలబడి ధర్మాన బ్రదర్స్‌కు దువ్వాడ సవాల్



**శ్రీకాకుళం, డిసెంబర్ 27:** జిల్లాలో వైసీపీ రాజకీయాలు రచ్చకెక్కాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వర్సెస్ ధర్మాన సోదరుల మధ్య వివాదం చిలికిచిలికి గాలివానగా మారింది. దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ధర్మాన సోదరులు కుట్రకు తెరలేపారనే వ్యాఖ్యలు చేస్తూ గత కొంతకాలంగా ధర్మాన సోదరుల అక్రమాలపై దువ్వాడ గళమెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం దువ్వాడ సతీమణి దివ్వెల మాధురికి నిమ్మాడకు చెందిన వైసీపీ కార్యకర్త ఫోన్ కాల్ చేశారు.దువ్వాడపై ధర్మాన సోదరులు దాడి చేయబోతున్నారని తెలిపారు. త్వరలో నర్సన్నపేట లేదా నిమ్మాడ దగ్గర దువ్వాడపై దాడి చేయాలని ధర్మాన సోదరులు వ్యూహం రచించినట్లు మాధురికి అప్పన్న చెబుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందిఈ నేపథ్యంలో గత అర్ధరాత్రి దువ్వాడ శ్రీనివాస్ నేషనల్ హైవేపై హల్‌చల్ చేశారు. తనపై కుట్ర జరుగుతోందని అన్నారు. ధర్మాన సోదరులు తనను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని.. ఇందుకోసం అల్లరి మూకలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. తనను చంపడానికి ఎవడొస్తాడో రండి అంటూ నేషనల్ హైవేపై నిలబడి దువ్వాడ సవాల్ విసిరారు. తనకు ఏం జరిగినా ధర్మాన సోదరులదే బాధ్యత అని అన్నారు. ఈ వ్యహారంపై నేడు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామని దువ్వాడ చెప్పారు. ప్రస్తుతం దువ్వాడ సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది.

# తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హెూదాపై మంత్రి నారాయణ క్లారిటీ



**అమరావతి,డిసెంబరు 27 :** తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హెూదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ.జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారాయణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# ఎంతకు దిగజారారు పవన్ ఫొటోపై అసభ్యకర పోస్ట్



**గుంటూరు, డిసెంబర్ 27:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తరచుగా అనుచిత పోస్టులు పెట్టడం సంచలనం రేపుతోంది. రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అసభ్యకరమైన వ్యాఖ్యలతో పవన్‌ను ఉద్దేశించి పలువురు అనుచిత పోస్టులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇలాంటి కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మరోసారి పవన్‌పై అసభ్యకరమైన పోస్టు పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. అది కూడా ఇటీవల ఇప్పటంలో ఓ వృద్ధురాలిని పవన్ కలిసిన ఫొటోలను అసభ్యకర రీతిలో పోస్టు చేశాడో వ్యక్తి. దీనిపై జనసేన నేతలు, కార్యకర్తలు, పవన్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా.. ఇచ్చిన మాట కోసం ఇటీవల గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి పవన్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆమె కాళ్లను నమస్కరించడంతో పాటు.. వృద్ధురాలిని మాతృభావంతో ఆప్యాయంగా ఆలింగం చేసుకున్నారు డిప్యూటీ సీఎం. అంతేకాకుండా వృద్ధురాలికి రూ.50వేలు, మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఎప్పుడూ అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. పవన్ రాకతో వృద్ధురాలు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేసింది.అయితే, సదరు వృద్ధురాలిని పవన్ ఆలింగనం చేసుకున్న ఫొటోను తప్పుడు దృష్టితో చూసిన ఓ వ్యక్తి.. అనుచిత వ్యాఖ్యలతో దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. నిందితుడు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసైనికులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుచితంగా పోస్ట్ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు

# రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం



**అమరావతి, డిసెంబ్ 27:** రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రీ మెన్ కమిటీ (శనివారం) సమీక్ష నిర్వహించింది. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. జరీబు భూ సమస్యలపై సర్వే పూర్తయిందన్నారు. జరీబు భూములపై జెన్యూన్‌గా ఎవరికి ఇవ్వాలి అనేదానిపై కమిటీ రిపోర్ట్ తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పది సెంట్లు కంటే తక్కువ ప్లాట్లు ఉన్నవాళ్లు 415 మంది ఉన్నారని... వారి సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. 2013 కంటే ముందు భూములు ఇచ్చిన రైతులు కూడా తమను ల్యాండ్ పూలింగ్ కింద పరిగణించమని అడుగుతున్నారని... కానీ అవి చట్టపరంగా సాధ్యం కావడం లేదని కేంద్రమంత్రి అన్నారు. వీధి పోటు భూములకు సంబంధించి సుమారు 150 ఉన్నాయని.. వీధి పోటుకు సంబంధించి మరో రెండు అంశాలు రైతుల కోరుతున్నారని. ఆ అంశాలను తర్వాత పరిగణిస్తామని స్పష్టం చేశారు. త్రీ మెన్ కమిటీ నిర్ణయం ప్రకారం తిరిగి లంక భూముల విషయంలో 356కు గాను 79 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన వారిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోమని కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ సమస్యలపై కూడా ఈ రివ్యూలో చర్చించినట్లు తెలిపారు. లార్జ్ రిటర్నబుల్ ప్లాట్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. పరిష్కారం దిశగా వర్క్ చేస్తున్నామన్నారు.హెల్త్ కార్డ్స్, పెన్షన్లు తదితర అంశాలపై కూడా చర్చించినట్లు చెప్పారు. స్థానికంగా 1596 మందిని క్యాపిటల్ వర్క్స్‌లో అధికారులు జాయిన్ చేసుకున్నారని.. ఇవి కాకుండా మరో 10 వేల మందిని రాజధానిలో ఉండే స్థానికులను కలిపే విధంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను జనవరి 1 నుంచి ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామన్నా రు. పెండింగ్ ఉన్న 2% రైతులకు కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని ఒక్కోటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటి వరకు లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.వారందరికీ పెన్షన్లు ఇస్తాం: ఎమ్మెల్యే శ్రావణ్‌ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్ల నిర్మాణలు, భారీ వాహనాల రాకపోకల వల్ల కొన్ని చోట్ల స్మశాన ప్రాంతాలు ఇబ్బందికరంగా మారుతు న్నాయన్నారు. మల్కాపురం, వెంకటాపురం గ్రామాల్లో స్మశానాలు లేవని... అలాగే మరికొన్ని ప్రాంతాల్లో బరెల గ్రౌండ్ ఏర్పాటు చేయాలని చెప్పామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగు వేలకు పైగా పెన్షన్లను రిజెక్ట్ చేశారని.. ఎవరెవరికి పెన్షన్లు మిస్ అయ్యాయో వాటి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే కొత్తగా పెళ్లయిన వారికి కూడా పెన్షన్లు అందజేయాలని చూస్తున్నామని చెప్పారు.శవ రాజకీయాలు మానుకోండి అమరావతిలో భూమి ఇచ్చిన వారికి బిలో పావర్టీ లైన్ ( తో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిన్న జరిగిన ఒక గ్రామ సభలో మాట్లాడుతూ ఉండగా రైతు రామారావు అకస్మాత్తుగా మరణించడం జరిగిందన్నారు. ఆ రైతుకు ఐదు ఎకరాల భూమి ఉందని... సభలో కూడా రామారావు మాట్లాడుతూ తమకు అందించే భూమి ఎక్కడ వస్తుందో స్పష్టంగా చెప్పాలని అడిగార న్నారు. చాలా వివరంగా, ఆయన మామూలుగా మాట్లాడుతూ ఉండగా అనుకోకుండా జరిగిన ఘటనను కొన్ని పత్రికలు, వైసీపీ నాయకులు శవాల మీద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏమీ లేని చోట ఇలాంటి దుష్ప్రచారాన్ని చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి,డిసెంబరు 27 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనపై డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనుంది. సీఎం చంద్రబాబు జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై శనివారం రోజున సచివాలయంలో.. మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా పలు కీలక అంశాల మీద చర్చించారు. ఈ సమావేశంలోనే ఏపీలో జిల్లాల పునర్విభజనపై చంద్రబాబు మంత్రులకు, అధికా రులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మదనపల్లె, పోలవరం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేయనున్నట్లు నవంబర్ నెలాఖరులో ప్రకటించింది. అలాగే కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలం ఏర్పాటుపైనా నవంబ ర్ 27న ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ ప్రాథమిక నోటిఫికేషన్ మీద అభ్యంతరాలు తెలపడానికి ఏపీ ప్రభుత్వం నెల రోజులు సమయం ఇచ్చింది. ఈ గడువు డిసెంబర్ 27తో పూర్తికాగా.. ప్రాథమిక నోటిఫికేషన్ మీద వ్యక్తమైన అభ్యంతరాలపై సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అభ్యంతరాల పరిశీలన అనంతర ం.. మార్పులు, చేర్పులతో డిసెంబర్ 31వ తేదీన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజనపై తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది.మరోవైపు జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ఏపీ ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే కురిచేడు, దొనకొండ ప్రాంతాలను మార్కాపురం జిల్లాలో కలపటంతో పాటుగా.. పొదిలిని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపా దనపైనా చర్చించినట్లు సమాచారం. రైల్వే కోడూరును తిరుపతి లో, గూడూరును నెల్లూరులో కలపాలనే ప్రతిపాదనపైన చర్చించి నట్లు తెలిసింది. ఈ విషయం మీద మరోసారి సమావేశమై.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ తర్వాత డిసెంబర్ 31వ తేదీన తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. మరోవైపు రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాతో పాటుగా.. మార్కాపురం వాసులు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లుగా మార్కాపురం ప్రత్యేక జిల్లాగా, మదనపల్లెను జిల్లాగా ఏర్పాటు చేయాలని నవంబర్ నెలలో ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రివర్గ ఉపసంఘం నివేదికను పరిశీలించిన అనంతరం.. సీఎం చంద్రబాబు ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

# కత్తి తీస్తే కటకటాలకే గుర్తుపెట్టుకోండి వైసీపీకి హెూంమంత్రి హెచ్చరిక



**అమరావతి, డిసెంబర్ 27:** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సం దర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ మూకా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఫైర్ అయ్యారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హెూంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

# రెచ్చిపోతున్న వైసీపీ శ్రేణులపై పోలీసుల ఉక్కుపాదం



**అమరావతి,డిసెంబరు 27 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వికృత చేష్టలు, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసేలా జగన్ బర్త్ డేను వైసీపీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గర్భిణిని కాలితో తన్ని అరాచకం సృష్టించారు వైసీపీ కార్యకర్తలు. బహిరంగ ప్రదేశాల్లో వేట కొడవళ్లను ప్రదర్శిస్తూ జంతు బలి చేసి జగన్ చిత్రపటాలకు రక్తాభిషేకం చేశారు.బహిరంగంగా జంతు బలి చేసి ప్రజలను భయభ్రాంతులకు వైసీపీ కేడర్ గురి చేశారు. 'నువ్వు సృష్టించే విధ్వంసం చూడాలని ఉంది జగనన్నా' అంటూ కత్తులతో కూడిన ఆయన చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నానా హంగామా సృష్టించారు. వైసీపీ నేతలు సృష్టించిన ఈ అరాచకంపై వివిధ పోలీస్ స్టేషన్లల్లో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులతో వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. బహిరంగ ప్రదేశాల్లో కత్తుల ప్రదర్శన, జంతు బలి చేసి రక్తాభిషేకాలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. బాణసంచా శబ్దాలతో తనకు ఇబ్బందిగా ఉందని చెప్పిన సంధ్యారాణి అనే గర్భిణిని కాలితో మానవత్వం లేకుండా వైసీపీ కార్యకర్త అజయ్ దేవా తన్ని భయాందోళనలకు గురిచేశాడు.ఆయనను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ట్రీట్‌మెంట్ ఇచ్చారు పోలీసులు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల్లో గొర్రెల తలను నరికి, రక్తంతో జగన్ ఫ్లెక్సీకి అభిషేకం చేశారు వైసీపీ కార్యకర్తలు. రాప్తాడు నియోజకవర్గంలో జగన్ ఫ్లెక్సీకి గొర్రెను బలిచ్చి వేడుకలు నిర్వహించారు. గొర్రె రక్తంతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ఫ్లెక్సీపై చల్లి వైసీపీ కార్యకర్తలు భయాందోళనకు గురిచేశారు. ఈ ఘటనలో ఓ వైసీపీ సర్పంచ్‌తో సహా 13మందిపై కేసు నమోదు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల్లోనూ అదే తంతుగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి భయాందోళనలకు గురిచేశారు. గోపాలపురంలోనూ వివాదస్పద వ్యాఖ్యలతో జగన్ చిత్రంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీని తొలగించి కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ తరహా వ్యవహారాలపైవైసీపీ శ్రేణులపై కఠిన చర్యలకు ఏపీ పోలీస్ శాఖ సిద్ధమవుతోంది.

# టీమిండియా కొత్త టీ20 కెప్టెన్‌గా యువ సంచలనం



భారత క్రికెట్ నియంత్రణ మండలి () రాబోయే 2026 టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో జట్టును మరింత పటిష్టం చేసేందుకు నాయకత్వ మార్పు అవసరమని చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి

సూర్యకుమార్ యాదవ్‌పై వేటు ఎందుకు?..రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. సూర్య సారథ్యంలో భారత్ వరుస విజయాలు సాధించినప్పటికీ, అతని వయస్సు (34 ఏళ్లు), వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటున్నారు. 2026 ప్రపంచకప్ నాటికి పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండి, జట్టును నడిపించగల యువ నాయకుడిని సిద్ధం చేయాలని గంభీర్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

రేసులో ఉన్న ఆటగాళ్లు ఎవరు?ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, కెప్టెన్సీ రేసులో ఓ ఆల్ రౌండర్ పేరు వినిపిస్తోంది. టీ20 ఫార్మాట్‌లో సూర్య స్థానంలో టీం ఇండియా కెప్టెన్ కాగల ఆటగాడు మరెవరో కాదు అక్షర్ పటేల్.అక్షర్ నమ్మకమైన స్పిన్-బౌలింగ్ ఆల్ రౌండర్ నుంచి టీం ఇండియాలో అత్యంత స్థిరమైన వైట్-బాల్ ప్రదర్శనకారులలో ఒకరిగా ఎదిగాడు. బౌలింగ్, లోయర్-ఆర్డర్ బ్యాటింగ్, ఫీల్డింగ్ అనే మూడు విభాగాలలోనూ అతని సహకారం అందించే సామర్థ్యం అతన్ని టీం ఇండియా టీ20 సెటప్‌లో కీలక సభ్యుడిగా మార్చింది.గత కొన్ని సీజన్లలో, అక్షర్ అనేక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇచ్చాడు. ఒత్తిడిలో తన ప్రదర్శనకు తరచుగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. ఈ స్థిరత్వం టీమ్ ఇండియాలో అతని నాయకత్వ లక్షణాలను దృఢపరచడంలో కీలక పాత్ర పోషించింది.

టీ20 ప్రపంచ కప్‌కు వైస్-కెప్టెన్..2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీం ఇండియా వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ నియామకం అతని పెరుగుతున్న ప్రభావానికి ప్రధాన సంకేతం.సూర్యకుమార్ యాదవ్ డిప్యూటీగా పనిచేయడం వల్ల అక్షర్‌కు అంతర్జాతీయ నాయకత్వంలోని సూక్ష్మ నైపుణ్యాలను ప్రత్యక్షంగా తెలుసుకోగలుగుతారు. ఈ పాత్ర అతని స్వభావం, వ్యూహాత్మక అవగాహన, నిర్ణయం తీసుకునే నైపుణ్యాలపై సెలెక్టర్ల నమ్మకాన్ని కూడా ప్రదర్శిస్తుంది.ఈ పాత్ర కోసం అతన్ని సిద్ధం చేయడం, జట్టు యాజమాన్యం అతన్ని స్వల్పకాలిక ఎంపికగా కాకుండా సంభావ్య వారసుడిగా చూస్తుందని స్పష్టంగా చూపిస్తుంది.

ఢిల్లీ క్యాపిటల్స్‌తో నాయకత్వ అనుభవం..అక్షర్ పటేల్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో టీం ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనప్పటికీ, ఐపీఎల్‌లో అతని నాయకత్వ అనుభవాన్ని విస్మరించలేం.అతను అధిక ఒత్తిడి పరిస్థితుల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాయకత్వం వహించాడు. అతని ప్రశాంతమైన ప్రవర్తన, ఆటగాళ్లను నిర్వహించడం కోసం ప్రశంసలు అందుకున్నాడు. అతని కెప్టెన్సీలో, జట్టు సమతుల్యత, క్రమశిక్షణను ప్రదర్శించింది. అక్షర్ తెలివైన నాయకుడు అనే భావనను బలోపేతం చేసింది.ఇటీవలి మీడియా నివేదికలు అతన్ని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ నుంచి తొలగించాయని సూచిస్తున్నాయి. కేఎల్ రాహుల్ ఆ బాధ్యతను స్వీకరిస్తారని భావిస్తున్నారు. అయితే ఈ మార్పును అక్షర్ నాయకత్వ సామర్థ్యాల కంటే ఫ్రాంచైజీ వ్యూహంగా చూస్తున్నారు.

సెలెక్టర్లు అక్సర్‌ను బలమైన పోటీదారుగా ఎందుకు పరిగణిస్తారు?

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ స్థిరత్వం, బహుముఖ ప్రజ్ఞ, దీర్ఘకాలిక విలువను అందించే కెప్టెన్‌ను ఎంచుకోవడానికి ఆసక్తిగా ఉంది. అక్షర్ పటేల్ ఈ ప్రొఫైల్‌కు సరిగ్గా సరిపోతాడు.

స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌ల మాదిరిగా కాకుండా, అతని ఆల్ రౌండ్ నైపుణ్యం స్థిరమైన ఎంపికను నిర్ధారిస్తుంది. నాయకత్వానికి అడ్డంకులను తగ్గిస్తుంది. ఫామ్, వయస్సు సంబంధిత ప్రణాళిక కారణంగా సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ స్థానం పరిశీలనలో ఉన్నప్పటికీ, అక్షర్ స్థిరమైన పెరుగుదల అతన్ని రేసులో దృఢంగా ఉంచుతుంది.

మార్పు జరిగితే, భారత జట్టు టీ20 జట్టును తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ప్రశాంతమైన, వ్యూహాత్మకంగా తెలివైన నాయకుడిని కనుగొనవచ్చు.గంభీర్ %-% అగార్కర్ వ్యూహం: కోచ్ గౌతమ్ గంభీర్ ఎప్పుడూ దూకుడుగా ఉండే ఆటగాళ్లను ప్రోత్సహిస్తారు. జట్టులో యువ రక్తం నింపాలని, సీనియర్లపై భారం తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. కొత్త ఏడాదిలో జరిగే మొదటి టీ20 సిరీస్ నుంచే ఈ మార్పులు అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

సూర్యకుమార్ యాదవ్ కేవలం బ్యాటర్‌గా కొనసాగితే అతనిపై ఒత్తిడి తగ్గి, మైదానంలో మరింత స్వేచ్ఛగా ఆడే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి బీసీసీఐ నుంచి దీనిపై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.

# పన్ను స్లాబ్‌ల నుండి ఐటీఆర్ వరకు




2025 సంవత్సరం పన్ను చెల్లింపుదారులకు అనేక విధాలుగా భిన్నంగా ఉంది. ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు జరిగాయి. పన్ను స్లాబ్‌లు, రాయితీలకు సంబంధించి కొత్త పరిణామాలు ప్రవేశపెట్టారు. ఇది సామాన్యుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. ఇంతలోలను దాఖలు చేసేటప్పుడు సాంకేతిక సమస్యలు చాలా మందిని వాపసుల కోసం వేచి ఉండవలసి వచ్చింది. ఇది వారి సమస్యలను మరింత తీవ్రతరం చేసింది. 2025 సంవత్సరం ముగియబోతోంది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టే ముందు, ఈ మార్పులను అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ కీలక మార్పుల గురించి తెలుసుకుందాం..1. కేంద్ర ప్రభుత్వం పన్ను శ్లాబులను మారుస్తుంది:మధ్యతరగతికి ఉపశమనం కలిగించడానికి పన్ను శ్లాబులను మార్చడానికి కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 2025 కేంద్ర బడ్జెట్‌లో పన్ను రహిత ఆదాయ పరిమితిని పెంచారు. కొత్త పన్ను స్లాబ్‌ల ప్రకారం, రిబేట్ పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు. దీని అర్థం జీతం పొందే వ్యక్తులు ప్రామాణిక తగ్గింపుల తర్వాత రూ.12.75 లక్షల వరకు ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.వచ్చే ఏడాది జనవరిలో బ్యాంకులకు భారీగా సెలవులు.. ఏయే రోజుల్లో అంటే2. ఐటీఆర్ ఫారమ్‌లో మార్పులు:%ు=% ఫారమ్‌లో చేసిన నిర్మాణాత్మక మార్పులు, సిస్టమ్ అప్‌డేట్‌లు చాలా మంది పన్ను చెల్లింపుదారులకు వాపసులలో జాప్యానికి దారితీశాయి. మ్యూచువల్ ఫండ్స్, షేర్లు, ఆస్తి నుండి మూలధన లాభాలకు సంబంధించిన ఆదాయపు పన్ను కేసులు గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు అసౌకర్యం కలిగింది.3. ఆదాయపు పన్ను చట్టంలో ప్రధాన మార్పులు:2025లో జరిగిన అతిపెద్ద మార్పులలో కొత్త ఆదాయపు పన్ను చట్టం ఒకటి. ఈ చట్టం దాదాపు 60 ఏళ్ల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టాన్ని భర్తీ చేస్తుంది. ఏప్రిల్ 1, 2026 నుండి అమలు అవుతుంది. సాధారణ పన్ను చెల్లింపుదారులు నియమాలను సులభంగా అర్థం చేసుకోవడానికి పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడంపై కొత్త చట్టం దృష్టి పెడుతుంది.4. మూలధన లాభాల పన్ను నియమాలు:2025లో ప్రభుత్వం మూలధన లాభాల పన్నులో ప్రధాన మార్పులను ప్రకటించింది. ఈక్విటీపై స్వల్పకాలిక మూలధన లాభాలపై పన్నును 15 శాతం నుండి 20 శాతానికి పెంచారు. పన్ను రహిత దీర్ఘకాలిక మూలధన లాభాల పరిమితిని రూ.1.25 లక్షలకు పెంచారు.5. సంస్కరణ నిర్ణయంకేంద్ర ప్రభుత్వం 2.0 ను ప్రారంభించింది. ఇందులో పరోక్ష పన్ను వ్యవస్థలో పెద్ద మార్పులు ఉన్నాయి. అనేక ముఖ్యమైన వస్తువులపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్




పీఎఫ్ అనేది ఉద్యోగులకు ఒక వరంలాంటిది. అత్యవసర సమయాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా తన సేవలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటుంది. ఈ క్రమంలో ఇప్పుడు మరింత వేగవంతం చేసేందుకు సిద్ధమైంది. కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ వెల్లడించిన వివరాల ప్రకారం.. మార్చి 2026 నాటికి పీఎఫ్ సభ్యులు ఏటీఎం, యూపీఐ ద్వారా నగదు ఉపసంహరించుకునే సౌకర్యం అందుబాటులోకి రానుంది.ఏటీఎం ద్వారా పీఎఫ్ నగదు విత్‌డ్రా ఎలా?కొత్త ప్రతిపాదన ప్రకారం.. బ్యాంక్ కార్డుల మాదిరిగానే సభ్యులకు పీఎఫ్ విత్‌డ్రా కార్డులను జారీ చేస్తారు. ఈ కార్డు సభ్యుడి యూఏఎన్, పీఎఫ్ ఖాతాకు కనెక్ట్ అయి ఉంటుంది. నిర్దేశించిన ఏటీఎంలకు వెళ్లి కార్డును స్వైప్ చేసి పిన్ లేదా ఓటీపీ ద్వారా నగదు తీసుకోవచ్చు. విత్‌డ్రా చేసిన నగదు నేరుగా మీ లింక్డ్ బ్యాంక్ ఖాతాలోకి జమ అవుతుంది.యూపీఐ ద్వారా తక్షణమే పీఎఫ్ మనీ ప్రస్తుతం పీఎఫ్ క్లెయిమ్ చేస్తే సెటిల్ కావడానికి చాలా రోజులు పడుతోంది. కానీ యూపీఐ విధానం ద్వారా ఇది క్షణాల్లో పూర్తవుతుంది. పోర్టల్ లేదా అనుమతించిన యూపీఐ యాప్‌లోకి లాగిన్ అయ్యిఎంపికను ఎంచుకోవాలి. ఓటీపీ లేదా బయోమెట్రిక్ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఆథెంటికేషన్ పూర్తయిన వెంటనే నగదు నేరుగా మీ బ్యాంక్ అకౌంట్‌లోకి వస్తుంది.ప్రపంచంలో న్యూ ఇయర్ వేడుకలు ఫస్ట్ ఎక్కడ జరుగుతాయో తెలుసా..వారంలో ఈ రోజున డబ్బు ఇస్తే అంతే సంగతులు.. లక్ష్మీదేవి కటాక్షం..ఎంత నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు?పదవీ విరమణ పొదుపును రక్షించే ఉద్దేశంతో ప్రభుత్వం పీఎఫ్ బ్యాలెన్స్‌లో 75శాతం వరకు మాత్రమే తక్షణ ఉపసంహరణలకు అనుమతించే అవకాశం ఉంది. మిగిలిన మొత్తం వడ్డీని సంపాదిస్తూ భవిష్యత్తు అవసరాల కోసం అలాగే ఉంటుంది. అలాగే 5 ఏళ్ల సర్వీస్ పూర్తయిన వారు ఇల్లు కొనుగోలు కోసం 90శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు.ముందస్తు జాగ్రత్తలు %-% అర్హతలుఈ సౌకర్యాన్ని పొందాలంటే ఉద్యోగులు ఇవి తప్పనిసరిగా పూర్తి చేయాలి. యాక్టివేషన్: మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివ్‌గా ఉండాలి. పూర్తి: ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు పీఎఫ్ ఖాతాకు లింక్ అయ్యి ఉండాలి.బ్యాంక్ ఒప్పందాలు: ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇప్పటికే 32 ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకుంది.

# 2 మ్యాచ్‌లు, 208 రన్స్



టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. చాలా కాలం తర్వాత దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున పరుగుల వరద పారించాడు. అయితే, అభిమానులకు షాక్ ఇస్తూ విరాట్ అకస్మాత్తుగా ఢిల్లీ జట్టును వీడి ఇంటికి బయలుదేరాడు. బెంగళూరు ఎయిర్‌పోర్ట్ నుంచి ఆయన నేరుగా ముంబైకి పయనమైనట్లు సమాచారం. అయితే కంగారు పడాల్సిన పనిలేదు, విరాట్ కేవలం తన కుటుంబంతో కలిసి కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవడానికి ఈ చిన్న విరామం తీసుకున్నాడు.విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి ఏకంగా 208 పరుగులు సాధించాడు. అంటే అతని సగటు 104గా ఉంది. ఆంధ్రాపై 131 పరుగులతో సెంచరీ బాదిన కోహ్లీ, గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. అయినప్పటికీ అద్భుత ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ఇప్పుడు వరుసగా మూడు మ్యాచ్‌లకు విరాట్ దూరం కానున్నాడు. న్యూ ఇయర్ సెలవుల తర్వాత విరాట్ మళ్ళీ జట్టుతో చేరుతాడా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.వార్తల ప్రకారం.. జనవరి 6న రైల్వేస్‌తో జరిగే మ్యాచ్ కోసం విరాట్ మళ్ళీ ఢిల్లీ జట్టుతో కలిసే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు కోహ్లీకి ఇదే ఆఖరి డొమెస్టిక్ మ్యాచ్ కానుంది. ఈ మ్యాచ్ ముగిసిన వెంటనే ఆయన టీమిండియాతో కలుస్తాడు. భారత్-న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11న వడోదరలో ప్రారంభం కానుంది. కివీస్ బౌలర్లను ఎదుర్కోవడానికి కోహ్లీ ఇప్పటికే పక్కా ప్రణాళికతో సిద్ధమయ్యాడని అతని ప్రస్తుత ఫామ్ చూస్తుంటే అర్థమవుతోంది.విరాట్ కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో ప్రస్తుతం భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. గత 6 వన్డే ఇన్నింగ్స్‌లలో ఆయన 6 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు, ఇందులో మూడు సెంచరీలు కూడా ఉన్నాయి. విరాట్ ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు పెద్ద సానుకూలాంశం. తన ఫ్యామిలీతో సరదాగా గడిపి, రీఛార్జ్ అయ్యి గ్రౌండ్‌లో పరుగుల వేట మొదలుపెడతాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# మూడో టీ20లో శ్రీలంక చిత్తు- సిరీస్ ఇండియా కైవసం



తిరువనంతపురంలో భారత్?, శ్రీలంకల మధ్య జరిగిన మూడో టీ20లో ఇండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ భారత్? కైవసం అయ్యింది. తొలుత రేణుకా సింగ్, దీప్తి శర్మ బౌలింగ్ అటాక్? వల్ల శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 112 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్? చాలా సులువుగా ఛేదించిం ది. కేవలం 13.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షెఫాలీ వర్మ (79పరుగులు: 3 సిక్స్?లు, 11 ఫోర్లు) వరుసగా రెండో అర్ధశతకంతో అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (21పరుగులు: 2 ఫోర్లు) రాణించింది.చెలరేగిన భారత బౌలర్లుతొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నెమ్మదిగా బ్యాటింగ్ చేసింది. వాస్తవానికి హాసిని పెరీరా (25 పరుగులు: 5 ఫోర్లు) దూకుడుగా బ్యాటింగ్ చేసినప్పటికీ, మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ చమరి ఆటపట్టు (3 పరుగులు) పరుగులు తీయడానికి బాగా ఇబ్బంది పడింది. చివరికి 5వ ఓవర్లో దీప్తి శర్మ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఆటపట్టు ఔటైంది. అనంతరం రేణుకా సింగ్ లిటరల్?గా మాయ చేసింది. ఆరో ఓవర్లో 2 వికెట్లు పడగొట్టింది. రెండో బంతికి హాసినీని, చివరి బంతికి హర్షిత (2)ను పెవిలియన్ పంపించింది. తరువాత రేణుకా బౌలింగ్‌లోనే నిలాక్షిక సిల్వ (4) ఎల్బీగా వెనుదిరిగింది. 10 ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తరువాత దూకుడుగా ఆడిన కవీషా (20 పరుగులు: 1 సిక్స్?, 2 ఫోర్లు)ను దీప్తి ఔట్ చేసింది. దీంతో 85 పరుగులకే శ్రీలంక టీమ్? సగం వికెట్లు కోల్పోయింది. 16వ ఓవర్లో రేణుకా సింగ్ పరుగులేమీ ఇవ్వకుండానే ఓ వికెట్ తీసింది. అనంతరం దీప్తి బౌలింగ్‌లో శ్రీలంక ఏడో వికెట్ కోల్పోయింది. దీంతో 20 ఓవర్లకు లంక జట్టు 112 పరుగులు మాత్రమే చేయగలిగింది.టీమ్‌ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ప్రపంచ రికార్డును అందుకుంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా పేసర్ మెగాన్ షట్ (151)ను ఆమె సమం చేసింది. శ్రీలంకతో మూడో టీ20లో 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన దీప్తి.. షట్ రికార్డును చేరుకుంది. దీప్తి 131 టీ20ల్లో 18.73 సగటుతో 151 వికెట్లు తీసింది. షట్ కంటే దీప్తి 8 మ్యాచ్‌లు ఎక్కువ ఆడింది. మొత్తంగా మహిళల క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తి (333) మూడో స్థానంలో ఉంది. జులన్ గోస్వామి (భారత్-355), కేథరిన్ బ్రంట్ (ఇంగ్లాండ్-335) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శ్రీలంకతో టీ20 సిరీస్ ముగిసేలోపు ఆమె రెండో స్థానానికి చేరుకోవచ్చు.దూకుడు పెంచాలనుకున్నాం

"ఇది మాకు గొప్ప సిరీస్. ప్రపంచకప్ విజయం తర్వాత మేం మా ఆటతీరు ఎలా ఉండాలన్నదానిపై చర్చించుకున్నాం. టీ20ల్లో మరింత దూకుడుగా ఆడాలనుకున్నాం. ఎందుకంటే ఈ ఫార్మాట్లో తర్వాతి ప్రపంచకప్ ఆడాల్సి ఉంది. ఇప్పటిదాకా మా ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. బౌలర్ల ప్రదర్శన ఎక్కువ సంతృప్తినిస్తోంది. టీ20ల్లో బౌలింగ్ చాలా కీలకం. ఈ సిరీస్ విజయంలో బౌలర్ల పాత్రే కీలకం. ఈ మ్యాచ్‌లో రేణుక గొప్పగా బంతులేసింది. శ్రీలంకకు టాప్ ఆర్డరే ప్రధానం. ప్రధాన బ్యాటర్ల వికెట్లు తీసి రేణుక మాకు పైచేయి సాధించే అవకాశమిచ్చింది. తొలి ఓవర్లో బంతులు సరిగా పడకపోయినా.. తర్వాత పుంజుకుని నాలుగు వికెట్లు తీయడం గొప్ప విషయం" అని హర్మన్‌ప్రీత్ సింగ్ తెలిపింది.

# సిప్ గృహ రుణం రూ.40 లక్షల ఇల్లు కొనడానికి ఏది మంచిది




ఇల్లు కొనడం అనేది ఒక ప్రధాన ఆర్థిక లక్ష్యం. అయితే పెరుగుతున్న ఆస్తి ధరల మధ్య, ఇల్లు కొనడానికి గణనీయమైన మొత్తంలో మూలధనం, దీర్ఘకాలిక ఆర్థిక బాధ్యత అవసరం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది గృహ రుణాలు తీసుకుంటారు. గృహ రుణం ఇంటికి తక్షణమే అందిస్తుంది. అయితే ఇది చాలా సంవత్సరాలు ఆర్థిక భారాన్ని కూడా సృష్టిస్తుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా మిస్ అవుతుంటాయి. తరచుగా గృహ రుణ వాయిదాలను తిరిగి చెల్లించడం ఒక సాధారణ పద్ధతి అయితే, చాలా మంది ఇప్పుడు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (%ూఖ%లు)తో సహా కొత్త ఎంపికల కోసం చూస్తున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులు, ఎక్కువ రిస్క్ తీసుకునేవారు ఎక్కువగా %ూఖ%లను ఎంచుకుంటున్నారు. ఇది ఇంటికి అవసరమైన నిధులను నిర్మించుకోవడానికి, మంచి రాబడిని పొందేందుకు వారికి సహాయపడుతుంది.చాలా మందికి గృహ రుణం లేదా %ూఖ% మధ్య ఎంచుకోవడం కష్టంగా ఉంటుంది. కానీ %జువీ×%ల భారం దీర్ఘకాలంలో సమస్యాత్మకంగా ఉంటుంది. మరోవైపు అదే %జువీ×% మొత్తాన్ని %ూఖ%లో పెట్టుబడి పెట్టడం వల్ల తరువాత ఇంటి కొనుగోలు కోసం గణనీయమైన నిధిని సృష్టించవచ్చు. ఒక వ్యక్తి 7.9% రేటుతో 20 సంవత్సరాల పాటు రూ.40 లక్షల గృహ రుణం తీసుకుంటే వారు బ్యాంకుకు సుమారు రూ.80 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో రూ.40 లక్షల వడ్డీ కూడా ఉంటుంది. మీరు 20 సంవత్సరాల పాటు %ూఖ%లో ప్రతి నెలా రూ.40,000 డిపాజిట్ చేస్తే, మీకు రూ.3.5 కోట్లకు పైగా కార్పస్ ఉంటుంది.ఈ నివేదిక %ూఖ, జువీ×% వెనుక ఉన్న గణితాన్ని వివరిస్తుంది. రూ.40,000 %ూఖ%తో పాటు మీరు మీ అద్దె ఇంటి అద్దెను కూడా చెల్లించాల్సి ఉంటుంది. మీరు నెలకు రూ.20,000 అద్దెగా చెల్లిస్తే, మీ మొత్తం బాధ్యత రూ.60,000 అవుతుంది. ఇంకా మీరు చిన్న వయస్సులోనే ని ప్రారంభిస్తేనే %ూఖ% ద్వారా ఇల్లు కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు అర్థం చేసుకోవడం ముఖ్యం. అప్పుడే మీరు 35-40 సంవత్సరాల వయస్సులోపు మీకు కావలసిన ఇంటిని కొనుగోలు చేయగలుగుతారు.రూ.40 లక్షల గృహ రుణంరూ. 33,209ప్రిన్సిపల్ మొత్తం: రూ. 40 లక్షలువడ్డీ మొత్తం: రూ. 39,70,182చెల్లించాల్సిన మొత్తం: రూ. 79,70,182ఈ లెక్క ప్రకారం.. 7.9% వడ్డీ రేటుతో 20 సంవత్సరాల పాటు రూ.40 లక్షల గృహ రుణానికి %జువీ×% దాదాపు రూ.33,209 అవుతుంది. 20 సంవత్సరాలలో చెల్లించే మొత్తం వడ్డీ దాదాపు అసలు మొత్తానికి సమానం. అంటే రూ.40 లక్షల రుణంపై వడ్డీగా రూ.40 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. గృహ రుణం తీసుకోవడం వల్ల అద్దె నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. ఇంటి యాజమాన్యం లభిస్తుంది. అలాగే పన్ను మినహాయింపుల నుండి ప్రయోజనాలు లభిస్తాయి. ఇంకా ఇంటి విలువ కూడా పెరుగుతుంది. దీని నుండి మీరు ప్రయోజనం పొందుతారు. అయితే, ప్రతికూలత ఏమిటంటే వడ్డీలో ఎక్కువ భాగం దీర్ఘకాలిక పొదుపు, ఇతర ఆర్థిక లక్ష్యాలను ప్రభావితం చేస్తుంది.ఇంటికి నిధులు నిర్మించడానికి పద్ధతి:

మరోవైపు, 20 సంవత్సరాల పాటు అదే రూ.40,000 నెలవారీ %ూఖ% గణనీయమైన మూలధనాన్ని సృష్టించగలదు. మ్యూచువల్ ఫండ్స్ సగటున 12% వార్షిక రాబడిని అందిస్తాయని అనుకుందాం. రాబడి మార్కెట్ సెంటిమెంట్‌పై ఆధారపడి ఉంటుంది. అవి ఎక్కువ లేదా తక్కువగా ఉండవచ్చు.మళ్లీ రికార్డ్.. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన బైక్ ఇదే.. టాప్ 10 జాబితా!

నెలవారీ మొత్తం: రూ. 40,000
పెట్టుబడి కాలం: 20 సంవత్సరాలు
రాబడి రేటు: 12%
పెట్టుబడి మొత్తం: రూ. 99,00,000
అంచనా వేసిన రాబడి: రూ. 2,71,94,294
మొత్తం నిధి విలువ: రూ. 3,67,94,294

రూ.40,000 ఇరవై సంవత్సరాల %ూఖ% ద్వారా రూ.3.67 కోట్లకు పైగా కార్పస్ వస్తుంది. రాబడి దాదాపు రూ.2.71 కోట్లు ఉంటుంది. ఉంటుంది. మీరు మీ %జువీ×% మొత్తాన్ని %ూఖ%గా బ్యాంకులో పెట్టుబడి పెడితే, మీరు రూ.3.67 కోట్ల కార్పస్ పొందుతారు.

# మోసపోయిన సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్



సోషల్ మీడియా వేదికగా జరుగతున్న ఆన్?లైన్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. దుండగులు ఆఖరికి భావోద్వేగాలను ఆయుధంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. ఈ స్కామ్?లో చిక్కుకుంటున్న వారిలో అన్ని వర్గాలు వారు ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ కూడా చేరారు. ఆయన ఆన్?లైన్ మోసానికి గురికావడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. మానవత్వంతో ఆయన చేసిన సహాయం దుర్వినియోగం కావడం పట్ల నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనే ప్రొఫైల్? పేరుతో ఓ వ్యక్తి వృద్ధురాలి ఫోటోను పోస్ట్? చేశాడు. తన తల్లి చనిపోయినట్లుగా ఆ పోస్ట్?లో పేర్కొన్నాడు. ఆమెనే వారి కుటుంబాన్ని చూసుకునేదని బాధను ప్రదర్శించాడు. తన తండ్రి కుటుంబాన్ని వదిలేసి వెళ్లినట్టు అందులో రాసుకొచ్చాడు. తల్లి అంతక్రియలు చేయడానికి డబ్బు లేదని, ఆర్థిక సాయం చేయాలంటూ జీవీ?ని వేడుకున్నాడు. అమ్మ పేరును వాడి హృదయాన్ని కదిలించేలా అడిగే సరికి జీవీ కరిగిపోయారు. ఆపదలో ఉన్నవారికి ఇది వరకు చాలా సందర్భాల్లో జి.వి. ప్రకాష్ సాయం చేశారు. 'అమ్మ' సెంటిమెంట్?తో ఆ పోస్టుకు స్పందించిన జీ.వి.ప్రకాశ్ కుమార్ ఇది నిజమా? కాదా? అని నిర్ధారించుకోకుండానే రూ.20,000ను ఆ వ్యక్తికి ఆన్?లైన్ ద్వారా పంపించారు. మనీ పంపినట్లు స్క్రీన్? షాట్?ను జి.వి. ప్రకాష్ అపరిచత వ్యక్తి పోస్టుకు రిప్లే ఇచ్చారు.ఫోటోను డీకోడ్? చేసిన నెటిజన్లుజి.వి. ప్రకాష్ షేర్ చేసిన స్క్రీన్ షాట్?ను చూసిన ఆయన అభిమానులు, నెటిజన్లు గమనించారు. అనంతరం అపరిచిత వ్యక్తి పోస్టు చేసిన వృద్ధురాలి మృతదేహం ఫోటోను డీకోడ్? చేసి జరిగిన మోసాన్ని అందరికి తెలిసేలా చేశారు. సోషల్ మీడియాలో యాక్టీవ్?గా ఉండే నెటిజన్లు, ఆయన అభిమానులు ఆ మృతదేహం ఫోటో ఫేక్ అని తేల్చారు. గూగుల్? ద్వారా సెర్చ్? చేస్తే ఆ ఫోటో ఎన్నో ఏళ్ల క్రితం నాటిదని తేలింది. ఈ ఎక్స్ ఖాతా కూడా కేవలం డబ్బులు వసూలు చేయడానికే సృష్టించిన తప్పుడు అకౌంట్ అని జి.వి. ప్రకాష్‌ను అప్రమత్తం చేశారు. అయితే ఈ మోసపోయిన ఘటనపై ఇప్పటివరకు జీ.వి. ప్రకాశ్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.ఇదిలా ఉండగా, సాయం కావాలని అడగ్గానే స్పందించిన ప్రకాశ్?ని నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తి మరోసారి రియల్? హీరోను చేస్తున్నారు. కొందరు చేసే ఇలాంటి మోసాల వల్ల నిజంగా డబ్బు అవసరమైనవారు బాధపడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇలాంటివి జరిగితే ఎవరు కూడా అత్యవసర సమయంలో సహాయం చేయడానికి ముందుకు రారని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సోషల్? మీడియాలో సాయం కావాలంటూ అడిగిన వారికి మానవతా దృక్పథంతో ముందుడే జీవీనే మోసం చేయడం సరైనది కాదంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. ఈ మోసాన్ని వ్యక్తిని వదిలి పెట్టకుండా, ఆ వ్యక్తిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు తమిళనాడు పోలీసులను కోరుతున్నారు.

# ఆ కారణం వల్లే నా సినిమాలు లేట్ అవుతాయి

: టాలీవుడ్ యంగ్? హీరో నవీన్ పొలిశెట్టి అంటేనే ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' వంటి వరుస విజయాలతో ఆయన ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరయ్యారు. అయితే ఆయన మొదట్నుంచీ బ్యాక్ టు బ్యాక్ కాకుండా కాస్త నెమ్మదిగా సినిమాలు చేస్తున్నారు. అలా నెమ్మదిగా సినిమాలు చేయడానికి ఎందుకు అంత సమయం తీసుకుంటారనే డౌట్ చాలా మందికి ఉంది. దీనికి నవీన్ తాజాగా సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం తన కొత్త సినిమా 'అనగనగా ఒక రాజు' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్నారు. ఈ ఈవెంట్?లో 'రాజు గారి పెళ్లి రో' అనే పాటను విడుదల చేశారు. ఆనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తాను సినిమాలు ఆలస్యంగా చేయడం వెనుక ఉన్న కారణాన్ని చెప్పారు.రూ. 400 టికెట్ విలువ నాకు తెలుసుతాను కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న పరిస్థితులను నవీన్ గుర్తు చేసుకున్నారు. "నా సినిమాలు టైమ్ తీసుకోవచ్చు. కానీ దానికి ఒక సింపుల్ రీజన్ ఉంది. నేను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పరిస్థితి వేరుగా ఉండేది. అప్పుడు నా ఫ్రెండ్ ఎవరైనా సినిమాకి వెళ్దాం అని అడిగితే, టికెట్ ధర రూ. 400 రూపాయలు అని తెలిస్తే భయపడేవాడిని. ఆ సినిమా బాగోలేకపోతే నా డబ్బులు వృథా అవుతాయని అనిపించేది. అందుకే, 'ఆ సినిమా నేను ఆల్రెడీ చూశాను, బాగాలేదు' అని ఫ్రెండ్స్‌కు అబద్ధాలు చెప్పి తప్పించుకునేవాడిని. ఎందుకంటే ఆ రూ.400 నాకు చాలా విలువైనవి" అని నవీన్ ఎమోషనల్ అయ్యారు.అది మీ కష్టార్జితం, బ్లాక్ మనీ కాదుప్రేక్షకులు సినిమాపై పెట్టే ఖర్చు గురించి నవీన్ గొప్పగా వివరించారు. "ఒక ఫ్యామిలీ సినిమాకు వస్తే కనీసం రూ.2000 ఖర్చు అవుతుంది. పైగా ట్రాఫిక్‌లో వచ్చి, రెండున్నర గంటల సమయాన్ని కేటాయిస్తారు. ఆడియన్స్ పెట్టేది బ్లాక్ మనీ కాదు. అది వాళ్ళ కష్టార్జితం. మధ్యతరగతి తల్లిదండ్రులు, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, బ్యాంకర్లు ఇలా అందరూ కష్టపడి సంపాదించిన జీతాల నుంచి మాకు కొంత ఇస్తున్నారు. అందుకే మీ ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని నేను కోరుకుంటాను. మీరు పెట్టే ఖర్చుకు న్యాయం జరిగేలా, ప్రతి సీన్ అద్భుతంగా రావడానికే నేను ఎక్కువ టైమ్ తీసుకుంటాను" అని స్పష్టం చేశారు.హిట్లు ఇచ్చింది మీరే!తన కెరీర్ విజయాలన్నీ ప్రేక్షకుల వల్లే సాధ్యమయ్యాయని నవీన్ పేర్కొన్నారు. "నన్ను 'ఏజెంట్'ని చేసింది మీరే. 'జాతిరత్నాలు'గా మార్చింది మీరే. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'ని గెలిపించింది మీరే. నా కెరీర్‌లో ఫ్లాప్స్ ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. ఎందుకంటే మీరంతా అంతగా నన్ను ఓన్ చేసుకున్నారు. మీరు నాపై చూపించిన ప్రేమకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికే ఈ గ్యాప్ తీసుకున్నాను" అని తెలిపారు.సంక్రాంతికి 'రాజు' వస్తున్నాడు

'అనగనగా ఒక రాజు' సంక్రాంతికి వస్తుందని చెప్పారు. "మీ ప్రేమను రెట్టింపు చేసి తిరిగి ఇవ్వడానికే 'అనగనగా ఒక రాజు' సినిమా చేశాను. మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమా రాబోతోంది. రేపు పండక్కి, అంటే జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ చిత్రం విడుదల కానుంది" అని తెలిపారు. ఈ ఈవెంట్‌లో విద్యార్థుల కేరింతల మధ్య నవీన్ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి బరిలో నవీన్ సినిమా అభిమానుల్లో జోష్ పెరిగింది. టికెట్ రేట్లు, ప్రేక్షకుల కష్టార్జితం గురించి నవీన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ప్రభాస్ పక్కన హీరోయిన్‌గా ఛాన్స్

ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస అవకాశాలతో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్.. ఇప్పుడు తెలుగులోకి తెరంగేట్రం చేస్తుంది. కెరీర్ మొదట్లో తనను ఎంతో మంది విమర్శించారని తెలిపింది. ప్రస్తుతం ఈ అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన కథానాయికగా నటిస్తుంది.మలయాళీ చిత్రపరిశ్రమలో ఆమె క్రేజీ బ్యూటీ. తక్కువ సమయంలోనే నటిగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. తెలుగులో మాత్రం ఇప్పటివరకు ఒక్క సినిమా చేయలేదు. ప్రస్తుతం ప్రభాస్ సరసన నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మొదట్లో ఎదురైన విమర్శలను బయటపెట్టింది. మలయాళీ చిత్రపరిశ్రమలో ఆమె క్రేజీ బ్యూటీ. తక్కువ సమయంలోనే నటిగా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు.. తెలుగులో మాత్రం ఇప్పటివరకు ఒక్క సినిమా చేయలేదు. ప్రస్తుతం ప్రభాస్ సరసన నటిస్తున్న ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మొదట్లో ఎదురైన విమర్శలను బయటపెట్టింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తూన్న ది రాజాసాబ్ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి మూవీలో నటిస్తున్నట్లు రూమర్స్ రాగా.. అవన్నీ అవాస్తవం అంటూ కొట్టిపారేసింది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ మాళవిక మోహనన్. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తూన్న ది రాజాసాబ్ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఈ బ్యూటీ మెగాస్టార్ చిరంజీవి మూవీలో నటిస్తున్నట్లు రూమర్స్ రాగా.. అవన్నీ అవాస్తవం అంటూ కొట్టిపారేసింది.ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పేట చిత్రంలో కీలకపాత్రలో కనిపించింది. తాజాగా మాళవిక మాట్లాడుతూ.. నటీనటులకు పర్ఫెక్ట్ లాంచ్ అవసరం అని అనుకున్నట్లు తెలిపారు. తాను కూడా పెద్ద సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్నానని అన్నారు. ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పేట చిత్రంలో కీలకపాత్రలో కనిపించింది. తాజాగా మాళవిక మాట్లాడుతూ.. నటీనటులకు పర్ఫెక్ట్ లాంచ్ అవసరం అని అనుకున్నట్లు తెలిపారు. తాను కూడా పెద్ద సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలనుకున్నానని అన్నారు.దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు తనకు రజినీకాంత్ పేట సినిమాలో అవకాశం ఇచ్చారు. రజినీతో నటించే అదృష్టాన్ని వదులుకోవాలని అనుకోలేదు. కానీ ఆ సినిమా తర్వాత అలాంటి అవకాశాలు ఇచ్చారు. నటించే అదృష్టాన్ని లని అనుకోలేదు. కానీ ఆ సినిమా తర్వాత అలాంటి అవకాశాలు వచ్చాయి. ఇక పై సైడ్ రూల్స్ మాత్రమే వస్తాయని కొందరు అన్నారు.నటీనటులను ఇంత త్వరగా జడ్జ్ చేస్తారని అప్పుడే అర్థమైంది. ఒక పెద్ద సినిమా ఆఫర్ వచ్చినప్పటికీ కథ నచ్చకపోవడంతో రిజెక్ట్ చేశాను. నేను మంచి పాత్రలు మాత్రమే చేస్తానని చెప్పకనే చెప్పాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది ఈ అమ్మడు. నటీనటులను ఇంత త్వరగా జడ్జ్ చేస్తారని అప్పుడే అర్థమైంది. ఒక పెద్ద సినిమా ఆఫర్ వచ్చినప్పటికీ కథ నచ్చకపోవడంతో రిజెక్ట్ చేశాను. నేను మంచి పాత్రలు మాత్రమే చేస్తానని చెప్పకనే చెప్పాను అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది ఈ అమ్మడు.



# శాంటా క్లాస్‌లా మారిపోయిన అల్లు వారసుడు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో ఈ బుజ్జి స్టార్?కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తన తండ్రి నటించిన సినిమాల్లోని స్టెప్పులను రీక్రియేట్ చేస్తూ, అప్పుడప్పుడు తన అల్లరితో సోషల్ మీడియాను ఊపేస్తుంటాడు ఈ చిచ్చరపిడుగు. మెగా మరియు అల్లు ఫ్యామిలీస్ నుంచి వస్తున్న ఈ వారసుడికి నెట్టింట మిలియన్ల కొద్దీ అభిమానులు ఉన్నారు. తాజాగా ఈ బుజ్జి హీరో ఒక ప్రత్యేకమైన గెటప్‌లో మెరిశారు. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొన్న తరుణంలో, ఈ స్టార్ కిడ్ తనదైన శైలిలో వేడుకలను జరుపుకుంటూ కనిపించారు. ఈ క్యూట్ వీడియోను ఆయన తల్లి సోషల్ మీడియాలో పంచుకోవడంతో అది కాస్తా క్షణాల్లో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ వీడియోలో ఏముంది? ఆ స్టార్ కిడ్ ఎవరు?సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న ఆ బుజ్జి హీరో మరెవరో కాదు.. అల్లు అయాన్! అల్లు అర్జున్ తనయుడు అయాన్ తన తల్లి స్నేహ రెడ్డితో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది. అయాన్ తన సోదరి అల్లు అర్హతో కలిసి కేక్ కట్ చేయడం, గిఫ్ట్స్ షేర్ చేసుకోవడం వంటి దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. ఎప్పుడూ ఏదో ఒక వెరైటీ అల్లరితో వార్తల్లో ఉండే అయాన్, ఈసారి ఈ క్రిస్మస్ వీడియోతో అందరి మనసు గెలుచుకున్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను అల్లు ఫ్యామిలీ ఎంతో ఘనంగా జరుపుకుంటుంది. ఈ ఏడాది కూడా ఇంటిని ఎంతో అందంగా అలంకరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఐకాన్ స్టార్ కుమారుడు ఒక వినూత్నమైన అవతారంలో ఎరుపు రంగు దుస్తుల్లో ఎంతో ముద్దుగా కనిపిస్తున్నారు. తన సోదరితో కలిసి ఇంట్లో ఉన్న క్రిస్మస్ ట్రీ వద్ద ఆయన చేసిన అల్లరి నెటిజన్లను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా ఆ వీడియోలో ఆయన పలికించిన హావభావాలు చూస్తుంటే, తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటున్నారని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.అల్లు అర్జున్? భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. తన పిల్లల ప్రతి చిన్న విషయాన్ని అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రిస్మస్ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశారు. ఆ వీడియోలో అల్లు వారసుడు ఒక పెద్ద గిఫ్ట్ బాక్స్‌ను తెరుస్తూ, అందులో ఉన్న సర్‌ప్రైజ్‌ను చూసి ఎంతో ఆశ్చర్యపోతూ కనిపిస్తారు.

# ఈ సినిమాకు నేను ఎమోషనల్ అటాచ్ అయ్యాను

స్వప్న సినిమాస్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఛాంపియన్. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషించారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ పీపుల్స్ ఛాంపియన్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్ మీట్ లో హీరో రోషన్, హీరోయిన్ అనస్వర రాజన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.పీపుల్స్ ఛాంపియన్ సక్సెస్ మీట్ లో హీరో రోషన్ మాట్లాడుతూ.. మీడియా అందరికీ థాంక్యు సో మచ్. ఛాంపియన్ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్టుకి నేను ఎమోషనల్ అటాచ్ అయ్యాను. స్వప్న అక్క నాకు ఎంతగానో సపోర్ట్ చేసింది. తనకి సినిమా అంటే చాలా పాషన్ సినిమా కోసం ఏమైనా చేస్తుంది. కిరణ్ గారికి థాంక్యూ, అలాగే జీకే గారికి, మా నిర్మాతలు అందరికీ థాంక్యూ సో మచ్. కళ్యాణ్ చక్రవర్తి గారితో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇప్పటినుంచి ఆయన నటన కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఆయన ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఆయన మాకు ఒక ఇన్స్పిరేషన్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను, మిక్కీ గారు బ్లాక్బస్టర్ ఆల్బమ్ ఇచ్చారు. ఆయన పాటలే చాలా పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేసుకుంటూ వెళ్లాయి. ఆయన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అదిరిపోయింది. అనస్వర చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. తనతో మళ్ళీ కలిసి పనిచేయాలని ఉంది. ఈ సినిమాని ఇండస్ట్రీలో చాలా మంది సపోర్ట్ చేశారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఛాంపియన్ ఎప్పటికీ నాకు స్పెషల్ ఫిలిం. నాకు ఈ స్క్రిప్ట్ ఇచ్చిన ప్రదీప్ గారికి థాంక్యూ. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా మా అందరికీ స్పెషల్. ఇది ఫ్యామిలీ మూవీ. అందరూ కూడా ఫ్యామిలీతో కలిసి వెళ్లి చూడాలని కోరుకుంటున్నాను అని రోషన్ అన్నారు. .రోయిన్ అనస్వర రాజన్ మాట్లాడుతూ.. సినిమాకి అద్భుతమైన విజయాన్ని ఇచ్చి మమ్మల్ని ఛాంపియన్స్ చేసిన ఆడియన్స్ కి థాంక్యూ. ఛాంపియన్ నా మొదటి తెలుగు సినిమా. థియేటర్స్ లో కూర్చుని ఆడియన్స్ రియాక్షన్ చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపించింది. ఇలాంటి ఎక్స్పీరియన్స్ ని నేను గతంలో ఎప్పుడూ చూడలేదు. గిరగిరా నా ఫేవరెట్ సాంగ్. మిక్కీ గారు అద్భుతమైన ఆల్బమ్ క్రియేట్ చేశారు. చంద్రకళ పాత్ర ఇచ్చిన ప్రదీప్ అన్నకి థాంక్యూ. సప్న గారి సపోర్ట్ కి థాంక్యూ. సినిమాకి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ఆడియన్స్ అందరికీ థాంక్యూ.. అని అనస్వర రాజన్ తెలిపింది.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala
(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794